# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 69 | హైదరాబాద్ | శుక్రవారం 29-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00





హిమాచల్‌లో జల ప్రళయం..
50 కి.మీ. ట్రాఫిక్ జామ్

## నేటి భారతం

- మీకు ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే.. ఎప్పుడూ బాధపడకండి..
- ఎక్కువుగా దానిగురించి ఎక్కువుగా ఆలోచించకండి..
- కాలం అనేది అందరినీ గమనిస్తూ ఉంటుంది.
- ఎవరికి ఎలాంటి సమాధానం చెప్పాలో చెప్పి తీరుతుంది..
- నువ్వు కేవలం నిమిత్తమాత్రుడివి.. ఏమి జరగాలో ఆ దైవమే చూసుకుంటుంది..
- ఏదో జరిగిందని, ఇంకేదో జరుగబోతుందని భయపడకండి.. మీకు తెలియని విషయం ఏమిటంటే ఏమీ జరగదు..
- ఏది జరగాలో..ఏమి జరిగించాలో అన్నీ కాలమే చూసుకుంటుంది..
- కాలాన్ని గౌరవించి.. నీపని మీరు చేసుకుని పోవడమే జీవితం..

– *బోయినపల్లి రమణా రావు*, సీనియర్ జర్నలిస్ట్..

# పేదోడి కడుపు కొడుతున్న దౌర్భాగ్యం..!



పది సంవత్సరాల బీ.ఆర్.ఎస్. ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఉన్న రేషన్ కార్డులను పీకి పడేశారని తీవ్రమైన విమర్శలు చేసిన డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డి.. అధికారం చేజిక్కించుకున్న తరువాత డైనమిక్ అనే పదాన్ని భూస్థాపితం చేశాడు.. అనుభవారాహిత్యంతో పరిపాలన సాగిస్తూ.. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాడు అన్న అపవాదు మూటగట్టుకున్నాడు.. తాను ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నట్టుగానే కనిపిస్తూ.. ఆ పథకాల్లో అంతులేని అవినీతిని నింపుతున్నాడని విశ్లేషకులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.. ఇదివరకే ఇందిరమ్మ ఇండ్ల ప్రసహనం గురించి చెప్పకున్నాం.. ఇప్పుడు రేషన్ కార్డుల వ్యవహారంలో వెలుగు చూసిన భయంకర నిజాల గురించి మీ ముందుకు తీసుకుని వస్తోంది "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"..

- తెలంగాణలో రేషన్ కార్డుల కుంభకోణం..
- వెలుగులోకి అవినీతి, అక్రమాలు
- అనర్హులకు విచ్చల విడిగా పంపిణీ..
- పెద్ద ఎత్తున చక్రం తిప్పుతున్న మధ్యవర్తులు..

12లో

## జేఎన్‌టీయూ హైదరాబాద్ అన్ని పరీక్షలు వాయిదా

- ఈ నెల 29, 39 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా
- ప్రకటించిన జేఎన్‌టీయూ హైదరాబాద్ 11లో
- పరీక్షలకు తదుపరి తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు వెల్లడి





## సిరిసిల్లలో వరద బీభత్సం..

హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ

## భారీ వర్షా లు, వరదలు.. ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే

- వర్షా ల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విహంగ వీక్షణం
- ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి
- వరద ప్రవాహాన్ని పరిశీలించిన రేవంత్ రెడ్డి




## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

అమీర్ పేటలోని బాలాజీ నెయ్యి దుకాణం నుంచి ఎగసిపడిన మంటలు

## హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి

: హరీశ్ రావు ఆగ్రహం

- వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారన్న హరీశ్




## ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు...




- ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు: చంద్రబాబు కీలక నిర్ణయాలు
- ఆధార్ తరహాలో కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం నిర్ణయం
- రైతు బజార్ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశం



## ఎన్నికల వేళ బీహార్ లోకి చొరబడిన ఉగ్రవాదులు...

- రాష్ట్రంలోకి ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదుల చొరబాటు 11లో

భారత శక్తి

## ప్రతి ఐదేళ్లలో 60 శాతం పెరుగుదల

బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరువ అవుతోంది. బంగారం ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. గత ఇరవై ఏళ్లలో పసిడి ధరల వేగం చూస్తే మతిపోతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2000వ సంవత్సరంలో రూ.4,400 ఉండగా.. 2005 నాటికి రూ.7 వేలకు పెరిగింది. 2010లో తులం బంగారం ధర రూ.18,500గా ఉండగా.. 2015 నాటికి రూ.26,300కి చేరుకుంది. 2020లో 10 గ్రాముల బంగారం ధర రూ.48,600గా ఉంది.ప్రస్తుతం తులం బంగారం ధర రూ.1,03,000గా ఉంది. పసిడి ప్రతి ఐదేళ్లకు సగటున 50 నుంచి 60 శాతం దాకా పెరుగుతూ చ్చింది. ఏడాదికి కనీసం 15 శాతం రేటు పెరుగుతోంది. నిజానికి కరోనా సమయంలో బంగారం ధర పెరిగినా.. తులం బంగారం రూ.లక్షకు చేరడానికి మరో పదేళ్లు పడుతుందని అప్పట్లో అంచనా వేశారు. కానీ ఆ అంచనాలన్నీ తప్పని నిరూపిస్తూ.. ఐదేళ్లు తిరక్కుండానే.. పుత్తడి రూ.లక్ష దాటి సామాన్యుల్ని బెదరగొడుతోంది.భౌగోళిక రాజకీయ అనిశ్చితుల తరుణంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ ధరలు చూశాక అసలు బంగారం ఎలా కొనాలా అని సామాన్యులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఓవైపు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. మరోవైపు పండగల సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇలాంటి టైమ్ లో పసిడి అందుబాటులో లేకుండా పోవడం సామాన్యుడికి మింగుడుపడటం లేదు. తులం బంగారం రూ.లక్ష పెట్టి కొని కూతుళ్ల పెళ్లిళ్లు చేయడం మధ్యతరగతి తండ్రులకు తలకు మించిన భారంగా మారింది. కానీ భారతీయ సమాజంలో పెళ్లంటే.. బంగారం తప్పనిసరి. అలాంటి పసిడి కొనే పరిస్థితి లేకపోవడంతో.. చాలా కుటుంబాల ప్లాన్లు తల్లకిందులౌతున్నాయి. కొంతమంది ఇతరత్రా ఖర్చు?లు తగ్గించుకుని, మరికొంతమంది బడ్జెట్ ఇంకా పెంచుకుని ఏవో తంటాలు పుడతున్నారు. కానీ మెజార్టీ మిడిల్ క్లాస్ తండ్రులు మాత్రం దేవుడిపైనే భారం వేసి నెట్టుకొస్తున్నారనే చెప్పాలి జూలై నెలలో కాస్త తగ్గుముఖం పట్టినట్టు అనిపించిన బంగారం ధరలు ఈ నెల మొదటి వారంలో ఊహించని విధంగా భారీ పెరుగుదలను నమోదు చేశాయి.భారతీయులకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, పండగల సమయాల్లో కచ్చితంగా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేస్తుంటారు. ఆడపిల్ల పెళ్లి సమయంలో వారికి బంగారం పెడతారు. ఇది మన దగ్గర ఎప్పటినుంచో సంప్రదాయంగా ఉంది. ఇంకా ఏదైనా చిన్న పిల్లల ఫంక్షన్ల సమయాల్లో బంగారాన్నే గిఫ్ట్‌గా ఇస్తుంటారు. అంతటి డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ దృష్ట్యానే రేట్లు ఉంటాయి. ఇక ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా బంగారానికి ఊహించని స్థాయిలో డిమాండ్ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రేట్లు కూడా రికార్డు స్థాయి గరిష్టాలకు ఎగబాకుతున్నాయి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో డాలర్ ప్రభావితం అవడం, యూఎస్ విధిస్తున్న సుంకాలు వెరసి బంగారం ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా డాలర్ బలం పుంజుకుంటే బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ విపణిలో బంగారం ధరలకు డాలర్ విలువకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రస్తుతం గ్లోబల్ ఉద్రిక్తతల మధ్య మార్పులకు లోనవుతున్న బంగారం ధరలు ప్రస్తుతం పెరుగుతున్నాయి.ట్రంప్ టారిఫ్‌లు పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేశాయి. మార్కెట్లలో అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఇలాంటి సంక్షోభ, సంక్లిష్ట సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉంటుంది. తద్వారా పెట్టుబడిదారులు ఇటువైపు మొగ్గుచూపుతారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి. భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ పెద్ద మొత్తంలో దిగుమతి సుంకాల్ని విధించారు. గోల్డ్ రేటు భారీగా పెరగ్గా.. మళ్లీ రష్యా చమురు వివాదం పరిష్కారం అయ్యే వరకు భారత్‌తో చర్చలేం ఉండవని ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో బంగారం రేట్లు మళ్లీ భారీగా పుంజుకున్నాయి. ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇప్పటివరకు పన్ను మినహాయింపు కింద ఉన్న స్విట్జర్లాండ్ బంగారంపై కొత్త టారిఫ్ వల్ల ప్రపంచ పసిడి మార్కెట్లో సరఫరా దెబ్బతినే అవకాశం ఉంది. ప్రధానంగా అమెరికా జాబ్ మార్కెట్ బలహీనత, ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రభావం బంగారంపై డైరక్ట్ గా పడుతోంది.మన దేశంలో కేవలం నగల కోసమే కాకుండా బంగారాన్ని పెట్టుబడిగా చూసే ధోరణి కూడా పెరిగింది. మన దగ్గర పెట్టుబడి మార్గాల విషయానికొస్తే బంగారంతో పాటు భూమి, ఫిక్స్ డ్ డిపాజిట్లున్నాయి. ఎక్కువ మంది భారతీయుల దృష్టిలో ఉన్న పెట్టుబడి ఆప్షన్లు ఇవే. కాకపోతే బంగారం, ఫిక్స్ డ్ డిపాజిట్ల కంటే భూమిపై పెట్టిన పెట్టుబడికే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. పాతికేళ్ల క్రితం 10 గ్రాముల బంగారం ధర రూ.4 వేలు. అదే ఇప్పుడు 10 గ్రాముల బంగారం ధర రూ.1,04.000. అంటే 2000వ సంవత్సరంలో 25 తులాలు బంగారం కొనుంటే.. ఇప్పుడు పాతిక లక్షల రూపాయలు అవుతాయి. అదే 2000వ సంవత్సరంలో రూ. లక్ష పెట్టి భూమి కొంటే.. అదిప్పుడు రూ. కోటి అవుతుంది. అదే పాతికేళ్ల క్రితం రూ.లక్ష ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తే.. ఇప్పుడు రూ.16 లక్షలు అవుతుంది. ఇక్కడ ఫిక్స్ డ్ డిపాజిట్ కంటే బంగారంపై ఎక్కువ ప్రతిఫలం వస్తోంది. కానీ దాని కంటే భూమి మీద పెట్టే పెట్టుబడికి మరింత ప్రతిఫలం వస్తుందని రుజువైపోతోంది. ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్న పసిడి ధరను దృష్టిలో పెట్టుకుని చూస్తే.. బంగారం కంటే భూమిపై పెట్టుబడి పెట్టడమే మేలనే అభిప్రాయాలు వస్తున్నాయి.

# పార్టీ విస్తరించేది ఎలాగా..

విజయవాడ, ఆగస్టు 28,

ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కల్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు. ఒక్క సినిమా చేస్తే చాలు పార్టీని ఏడాది పాటు నడపటానికి అవసరమైన డబ్బులు సమకూరుతాయి. అందులో పవన్ కల్యాణ్ కు, రాజకీయ నేతలకు మధ్య చాలా తేడా ఉంది. ఏదో చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారు. వారసత్వంగానో లేక రాజకీయాల్లో పదవులు సంపాదించుకుని సొమ్ములు మూటగట్టుకుందామన్న ధ్యాస కూడా లేదు. తాను ఫీలయితే సొంత డబ్బులు అయినా ఇచ్చి ఆ సమస్యకు పరిష్కారం చూపడంలో ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ముందుంటారు. అటువంటి పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా జోడీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తుందని ఆశించారు. అయితే అనేక కారణాలు ఆయన కాళ్లకు బ్రేకులు వేశాయనే చెప్పాలి.ఎందుకంటే గత పధ్నాలుగు నెలల నుంచి పవన్ కల్యాణ్ తనకు బాధ్యత అప్పటించిన మంత్రిత్వ శాఖలో విజయం సాధించినప్పటికీ, ఉప ముఖ్యమంత్రిగా మాత్రం ఆశించిన రీతిలో పనితీరు లేదన్నది ప్రజాభిప్రాయంగా వినిపిస్తుంది. ఏ విషయంలోనూ కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు తప్పని చెప్పే పనికి దూరంగా ఉంటుండటంతో కొంత పవన్ ఇమేజ్ రాజకీయంగా డ్యామేజీ అయిందనే చెప్పాలి. అయితే పవన్ కల్యాణ్ అంటే నేటికీ అభిమానమున్న జిల్లాలు కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. అక్కడ కూడా 2024 ఎన్నికల కంటే ముందున్న పరిస్థితులకు భిన్నంగా మారాయి. అయినా రెండు జిల్లాల్లోనే నేటికీ పవన్ కల్యాణ్ పార్టీ బలంగా ఉండటంతో మిగిలిన జిల్లాల్లో బలహీనంగా ఇప్పటికీ కొనసాగుతుండటంతో రానున్న ఎన్నికల నాటికి పవన్ రంగంలోకి దిగి మార్చకపోతే మరింత దిగజారే అవకాశాలున్నాయన్నది సుస్పష్టం.జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో జనసేన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన వేలాది మంది కార్యకర్తలు హాజరుకానున్నారని సమాచారం. ఈ సమావేశం ద్వారా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ బలోపేతం కోసం పవన్ ఎలాంటి సూచనలు చేయనున్నారు, కూటమి ప్రభుత్వ ఏర్పాటులో తమ పాత్రపై చెబుతారా అన్నది ఆసక్తి పెంచుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కేడర్ బలోపేతం కోసం పవన్ యాక్షన్ ప్లాన్ ఏంటన్నది ఈ సమావేశాలతో క్లారిటీ రానుంది

# ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు

అనంతపురం, ఆగస్టు 28

ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మంత్రి సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

===================

## భారీవర్షాలు...వరదలతో కామారెడ్డి జిల్లా అతలాకుతలం

భిక్కనూర్ రూట్?లో వేలాడుతున్న రైలు పట్టాలు

భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

కామారెడ్డి బిక్కనూర్? మార్గంలో రైలు పట్టాల కింద పోటెత్తిన భారీ వరద

భారీ గండి – ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిపివేత

: రాష్ట్ర వ్యాప్తంగా జోరు వానలు కురుస్తున్నాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో కుండపోత వర్షం బీభత్సం సృష్టిస్తోంది. చెరువుల నుంచి వరద నీరు భారీగా ప్రవహిస్తుండటంతో ఎక్కడికక్కడ రోడ్లు, కల్వర్టులు తెగిపోయాయి. వందలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి ఇసుక మేటలు వేసింది. ఇళ్లలోకి నీరు చేరి నిత్యవసరాలు తడిసి ముద్దయ్యాయి. లో లెవల? వంతెనలపై వరద ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. రహదారులపై వరద ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో పోలీసులు బారికేడ్లు అడ్డుపెట్టి రాకపోకలు నిలిపివేశారు. రాష్ట్రంలో కామారెడ్డి జిల్లాలోని రాజంపేటలో అత్యధికంగా 41.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది, కామారెడ్డిలో 28 సెంటీమీటర్లు, మెదక్?లోని హవేలీఘన్?పూర్?లో 26సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది.కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల బీభత్సంఎల్లారెడ్డి మండలంలో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ క్రమంలో కామారెడ్డి –భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. హైదరాబాద్–కామారెడ్డి మధ్య పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రెండు ట్రైన్లను రద్దు చేయగా, మరో నాలుగు రైళ్లను దారి మళ్లించారు. కాచిగూడ–మెదక్, నిజామాబాద్–తిరుపతి ట్రైన్లను రద్దు చేశారు. తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి(వంతెన) నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. డీసీఎంలో అమర్చినటువంటి నీళ్ల ట్యాంకర్ పైకి ఎక్కి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ వరద కారణంగా రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో స్థానికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.కామారెడ్డిలో భారీగా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. పట్టణాన్ని వరద నీరు చుట్టుముట్టింది. పలు కాలనీలు జలమయం అయ్యాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు. వరద నీటి నుంచి తమను రక్షించాలని జీఆర్ కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు. మరోవైపు పట్టణంలో రోడ్డుపై నిలిపిన కార్లు వరద ధాటికి నీటిలో కొట్టుకుపోయాయి. బీబీపేట నుంచి కామారెడ్డి వైపు వెళ్లే రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి.అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్‌భారీ వర్షాల దృష్ట్యా కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్(జాతీయ విపత్తు రెస్క్యూ బృందాలు), ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

===================

## ఆడారికి కీలక పదవి

# తెలుగు తమ్ముళ్ల ఫైర్

విశాఖపట్టణం, ఆగస్టు 28,

అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కాషాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన లాబీయింగ్ చేసేవారనేది టీడీపీ వర్గాల టాక్. ఈ కారణంతోనే డెయిరీ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల మీద 2004 ? 2009 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహించింది.అయితే, ఆ నివేదికలు., యా జమాన్యంపై తీసుకున్న చర్యలు బహిర్గతం కాకపోగా అసలు చర్చల్లోకి రావడం మానేసి చాలా కాలం అయింది. ఈ పరిస్థితుల్లో.. 2019ముందు తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ పాలిటిక్స్ ప్రారంభించారు తులసీరావు కుమారుడు అడారి ఆనంద్ కుమార్. తండ్రి కేవలం తెర వెనక రాజకీయం చేయగా.. ఆనంద్ మాత్రం ఆన్ స్క్రీన్ ఎంటరైపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ సీట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. రాజకీయ కుటుంబం, సామాజిక, ఆర్థికంగా పటిష్టంగా ఉండటంతో ఆనంద్‌పై ఆఖరి నిముషంలో అభ్యర్థిని మార్చి కొత్త స్కెచ్ వేసి సక్సెస్ అయింది వైసీపీ. అనూహ్యంగా గవర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సత్యవతి అభ్యర్థిగా నిలిపిన ఫ్యాన్ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనగా వున్న విజయ విశాఖ డెయిరీపై పాలకవర్గం మీద దృష్టి సారించిందనే ప్రచారం జరిగింది.ఆ ప్రచారం నడుమే.. ఎవ్వరూ ఊహించని విధంగా.. వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు ఆనంద్. తండ్రి టీడీపీకి స్టాండ్ అయితే కుమారుడు వైసీపీలో యాక్టివ్ పాలిటిక్స్ మొదలెట్టారు. గ్రేటర్ విశాఖపై పట్టు బిగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ.. 2024 ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకర్గంపై ఫోకస్ పెట్టింది. ఆ క్రమంలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబుపై పోటీ చేసిన ఆనంద్.. బలమైన అభ్యర్థిగా ప్రొజెక్ట్ అవ్వడంతో ఫలితాలు వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ, కూటమి వేవ్, వైసీపీ అంతర్గత రాజకీయాలు కారణంగా ఆనంద్ ఓడిపోయినట్టు చెప్పుకుంటారు. దీంతో ఆయన యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం అవుతారని, వ్యాపారాలపైనే దృష్టి సారిస్తారనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే కొన్ని నెలలు కామ్‌గా ఉన్నారు అడారి. అదే సమయంలోలో కూటమి పార్టీలు కీలక ఆరోపణలను తెరపైకి తెచ్చాయివిశాఖ డెయిరీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, కుటుంబ పాలన కారణంగా నష్టం జరుగుతోందని, పాడి రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందని ఆరోపించింది టీడీపీ. డెయిరీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కలిపేసుకుందంటూ జనసేన మరో విషయాన్ని బయటపెట్టింది. ఈ పరిణామాలన్నిటి మధ్య? విచారణ కోసం శాసనసభ లో పట్టుబట్టింది టీడీపీ. దీంతో విచారణకు హౌస్ కమిటీని నియమించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన జరిపి.. అసలు వచ్చిన ఫిర్యాదుల కంటే ఎక్కువ, ఇంకా తీవ్రమైన అవకతవకలు జరిగినట్టు అభిప్రాయపడింది. లెక్కలు తీసేందుకు సాంకేతిక సహకారం కూడా అవసరమని భావించింది. దీంతో విశాఖ డెయిరీలో అడారి ఫ్యామిలీ హవా ముగిసినట్టేనన్న ప్రచారం మొదలైంది. కీలకమైన డైరెక్టర్లు టీడీపీలోకి జంప్ అయిపోవడంతో డెయిరీ పాలిటిక్స్ ఆసక్తికరంగా కనిపించాయిఈ వ్యూహాలను ఆనంద్ ఎలా ఎదుర్కొంటారన్న చర్చ జరుగుతుండగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారాయన. అనూహ్యంగా బీజేపీ తీర్థం పుచ్చేసుకోవడం?..దానికి పార్టీ ముఖ్య నాయకత్వం నుంచి పూర్తిస్థాయి సానుకూలత వ్యక్తం కావడం ఆసక్తికర పరిణామం. కేవలం డెయిరీ మీద పట్టు నిలబెట్టుకోవడం కోసమే ఆనంద్ సేఫ్ గేమ్ ఆడారన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అదలా ఉండగానే? ఇప్పుడు అడారికి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్ష పీఠం లభించింది. ఇది కూటమిలో ప్రధాన భాగస్వామిగా వున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఊహించనిది. ఇప్పుడు కూడా టీడీపీ నాయకులు అడారి అవినీతి గురించి బహిరంగంగా మాట్లాడతారా? మిత్రపక్షం రాష్ట్ర ఉపాధ్యక్షుడి మీద విచారణ కోరతారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు హౌస్ కమిటీ విచారణ ఎంత సమర్థవంతగా ముందుకు వెళుతుందన్నది బిగ్ క్వశ్చన్. అడారి ఎత్తును టీడీపీ చిత్తు చేస్తుందా? లేక మన కూటమిలోకి వచ్చేశాడు కదా అని సర్దుకుపోతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

## సత్తుపల్లి సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

ఖమ్మం,

మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల సత్తుపల్లి సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. జెవిఆర్ ఓసిలో 98 మిల్లీమిటర్లు, కిష్టారం ఓపెన్ కాస్టల్లో 160 ఎంఎం వర్షపాతం నమోదు అయింది. ఉపరితల గనులలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో జెవిఆర్, క్రిష్టారం రెండు ఓసీలలో కలపి 50,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 2,60,000 క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపు పనులకు పూర్తిగా ఆటంకం ఏర్పడింది.నిన్న, ఈరోజు 240 హెచ్పి మోటార్లతో సహాయంతో ఓసిల్లో నీటిని తోడి బయటకు పోస్తున్నారు

## అపోలోలో సైబర్ డిఫెన్స్ శిక్షణ

చిత్తూరు, ఆగస్టు 28:

ది అపోలో యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న నైతిక హ్యాకింగ్, సైబర్ రక్షణపై ప్రాక్టికల్ శిక్షణ శిబిరం(ఎథికల్ హ్యాకింగ్ & సైబర్ డిఫెన్స్ హ్యాండ్స్?ఆన్ వర్క్షాప్) గురువారం అపోలో నాలెడ్జ్ సిటీ క్యాంపస్లో ఘనంగా ప్రారంభమైంది. వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ దీన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, అపరిచిత కాల్స్, మోసపూరిత మెసేజ్లు, ఆన్లైన్ ట్రాన్సాక్షన్ మోసాలు రోజువారీ సవాళ్లుగా మారాయని, ప్రభుత్వాలు, బ్యాంకులు, సైబర్ క్రైమ్ సంస్థలు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నా మోసాలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు కాకుండా, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దిశగా అపోలో యూనివర్సిటీ విద్యార్థులకు బలమైన వేదికను అందిస్తోందని ఆయన తెలిపారు.

డా. వినోద్ భట్ పరిశోధనల దిశను ప్రస్తావిస్తూ ? చాలా పరిశోధనలు వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమైపోతున్నాయని, సమస్యల పరిష్కార దృష్టితో జరగడం లేదని వ్యాఖ్యానించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా పరిశోధనలు జరిగితే ఫలితాలు వేగంగా అందుతాయని తెలిపారు. త్వరలో అపోలో యూనివర్సిటీ ఇంక్యుబేటర్ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

మూడు రోజులపాటు కొనసాగే ఈ వర్క్షాప్లో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. మొదటి రెండు రోజులు లైవ్ హ్యాండ్స్?ఆన్ ట్రైనింగ్, మూడవ రోజు హ్యాకథాన్ నిర్వహించి విద్యార్థులు జట్లుగా తమ ప్రతిభను ప్రదర్శిస్తారు.

ప్రముఖ సైబర్ సెక్యూరిటీ నిపుణుడు సృజన్ అట్లూరి, ఆయన బృందం ఈ వర్క్షాప్కి రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డా. జగదీశన్, కో?ఆర్డినేటర్లు డా. మంజు, డా. హిమబిందు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖలో అంగరంగ వైభవంగా మొదటి రోజు నిమజ్జన కార్యక్రమం

విశాఖపట్నం

విశాఖలో వినాయక చవితి ఉత్స వాలు అట్టహాసంగా జరిగాయి. మొదటిరోజు పూజలు చేసిన తర్వాత విశాఖ సాగర తీరంలో నిమజ్జన కార్యక్రమాలు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు తలపై విఘ్నేశ్వరుని పెట్టుకొని జై గణేశా అంటూ బీచ్ లో నిమజ్జనం చేశారు. నగర ప్రజలు విఘ్నేశ్వరులతో బీచ్ కి రావడంతో సాగర్ తీరం అంతా కూడా సందడి వాతావరణం నెలకొంది.ఇదే సమయంలో నిమజ్జ నానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. ప్రధానంగా పోలీస్, జీవిఎంసి, రెవెన్యూ, ఏజెన్సీల సహకారంతో నిమజ్జనానికి పక్కా ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేసింది.

## ప్రకాశం బ్యారేజ్ దగ్గర పెరిగిన వరద ఉధృతి

విజయవాడ

విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. వరద ఉధృతి పెరిగితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం వుంది. ప్రకాశం బ్యారేజ్లోకి 3.5 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతోంది. బ్యారేజ్ 69 గేట్లు ఎత్తి దిగువకు 3.49 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేసారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసారు.

## చేపలవేటకు వెళ్లి బాలుడు మృతి

సూర్యాపేట

కోదాడ మండలం గణపవరంలో చేపల వేటకు వెళ్లి కుక్కడపు మనోహర్ (13) అనే బాలుడు మృతి చెందాడు. చేపలు పడుతుండగా తూములోకి జారిపోయాడు. జేసీబీ సహాయంతో తూములను పగలగొట్టి గ్రామస్తులు మృతదేహాన్ని బయటకు తీసారు.

## వెంకటగిరి రైల్వేస్టేషన్ శివార్లలో దారుణ హత్య జరిగింది

తిరుపతి

వెంకటగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శివా అనే యువకుడు దారుణహత్యకు గురయ్యాడు.. వెంకటగిరి రూరల్ మండలం, అమ్మపాలెం గ్రామ పంచాయతీకి చెందిన ఆటోపాక శివయ్య (25) అనే వ్యక్తి గత రెండురోజులుగా కనపడటం లేదని పోలీసుస్టేషన్ లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే కుటుంబసభ్యుల గాలింపు చర్యల్లో భాగంగా రాత్రి శివయ్య వెంకటగిరి రైల్వేస్టేషన్ సమీపంలోని అటవీప్రాంతంలో శివయ్య మృతదేహాన్ని గుర్తించిన పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గూడూరు డీఎస్పీ గీతాకుమారి నేతృత్వంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# అందరూ మిత్రులే...

విజయవాడ, ఆగస్టు 28,

ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్న బీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గా వ్యవహరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. 2024లో తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి ఇక గత పదేళ్ల నుంచి ఏ ఎన్నికలో ఏ ఫలితం వచ్చినప్పటికీ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అవసరమైన సమయంలో టీడీపీ, వైసీపీలు నేరుగానే మద్దతు ప్రకటిస్తూ వస్తున్నాయి. ఒకరకంగా చూడాలంటే టీడీపీ, వైసీపీలు రెండూ బీజేపీని శత్రువుగా చూడటం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ కు మాత్రం దగ్గరయ్యే ప్రయత్నం చేయడం లేదు. అందుకే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆమోదించే ప్రతి బిల్లును కూడా సమర్థించే పరిస్థితులు వచ్చాయి. అందుకే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి శత్రుపార్టీ అంటూ ఏమీ లేదు. అందరూ మిత్రులే. అదే పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మాత్రం ఇటు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్, అటు జాతీయ పార్టీ కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉ ండగా, ఏపీలో మాత్రం భిన్నమైన రాజకీయ పరిస్థితులున్నాయి. భవిష్యత్ లోనూ ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి. ఎవరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సపోర్ట్ మాత్రం బీజేపీకి ఇవ్వడం మాత్రం ఇక్కడ రివాజుగా మారింది. తాజాగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ వైసీపీ మద్దతు పలకడంతో మరొకసారి ఇది చర్చనీయాంశంగా మారింది.

# బార్ల వైపు చూడని జనం

గుంటూరు, ఆగస్టు 28, (

ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయి. అయినా సరే ఎందుకో గాని ఈ సారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840 బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరోజుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులు కేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికారులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి, తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం, విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చాయంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నారు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూలంగా లేదని.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ బార్ కు కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తామనే రూల్ పెట్టడంతో.. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం కూడా వ్యాపారులు లైసెన్స్లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే ఏపీలో మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్లను ఏర్పాటు చేసుకునేందుకు ఇటీవలే ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అంతేకాకుండా రూ.99 కి దొరికే క్వార్టర్ మద్యాన్ని బార్లలో అమ్ముడానికి వీలు లేదనే నిబంధన కూడా తీసుకువచ్చింది.ఎన్టీఆర్ జిల్లాలో 130 బార్లు ఉండగా.. కేవలం 10 బార్లకే దరఖాస్తులు వచ్చాయి. గుంటూరు జిల్లాలో 110కి గానూ 9 బార్లకు మాత్రమే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కృష్ణా జిల్లాలో 39 బార్లు ఉండగా.. వాటిలో ఏడింటికి.. కర్నూలు జిల్లాలో 23 బార్లకు 6 బార్లకు మాత్రమే 4 లేదా అంతకుమించి అప్లికేషన్లు వచ్చాయి.మొత్తం 3,332 మంది రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని.. వారంతా అప్లికేషన్ చేసుకున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసే ప్రక్రియ మొదలు అవుతుందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు. వినాయక చవితి, బ్యాంకు సెలవు కారణంగా.. అప్లికేషన్ల స్వీకరణ గడువును పొడిగించినట్లు తెలిపారు.

# కాకినాడ కూటమిలో కలకలం

కాకినాడ, ఆగస్టు 28

కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిల్లి సత్యనారాయణమూర్తి తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది. మీడియా సమావేశంలో ఆయన లేవనెత్తిన పలు అంశాలు చర్చకు దారితీశాయి. టీడీపీ నాయకులకు ప్రాధాన్యతనివ్వడం లేదని ఆయన ఆవేదన వెళ్లగక్కారు. అయితే కాకినాడ జిల్లాలోని కూటమిలో కుంపటి నివురు గప్పిన నిప్పులా రాజుకుంటుందని చర్చ సాగుతోంది.ఇప్పటికే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలోను ద్వితీయ శ్రేణి నాయకత్వం అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదంటూ టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆరోపించటంపై కాకినాడ జిల్లాలో కూటమి ఐక్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..కాకినాడ రూరల్ నియోజకవర్గంలో టీడీపీకు అత్యంత విశ్వసనీయమైన దంపతులుగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఆమె భర్త పిల్లి సత్యనారాయణమూర్తికి పేరు ఉంది. ఎమ్మెల్యేగా అనంతలక్ష్మి ఉన్నప్పటికీ నియోజకవర్గ కో ఆర్డినేటర్గా ఆమె భర్త సత్యనారాయణమూర్తి వ్యవహరిస్తుంటారు.1999 అప్పటి సంపర నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేసి అనంతలక్ష్మి గెలిచారు. ఆ తరువాత నియోజకవర్గాల పునర్విభజన తరువాత కాకినాడ రూరల్ నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్న ఈ దంపతులు టీడీపీకు అత్యంత విశ్వసనీయమైన నాయకులుగా గుర్తింపు పొందారు.. ఆ తరువాత 2014లో టీడీపీ తరఫున కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుపై పోటీచేసి 9 వేలకుపైగా మెజార్టీ పొంది విజయం సాధించారు. 2019లో కూడా పిల్లి అనంతలక్ష్మికే ప్ర?ధాన్యత ఇచ్చి కాకినాడ రూరల్ టీడీపీ సీటు ఇచ్చి పోటీలో దింపింది. అయితే మాజీ మంత్రి కురసాల కన్నబాబు విజయం సాధించారు..ఆ తరువాత కాకినాడ రూరల్ నియోజకవర్గాల సమన్వయ కర్తలుగా కీలక బాధ్యతలు స్వీకరించిన పిల్లి దంపతులకు 2024లో మాత్రం తీవ్ర నిరాశే ఎదురయ్యింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన నేపథ్యంలో కాకినాడ రూరల్ జనసేన పార్టీకి కేటాయించడంతో పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి అనుచరులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాకినాడలోని వీరి నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. అధిష్టానం పిలుపుతో ఉన్నఫలంగా అమరావతి వెళ్లిన దంపతులు చివరకు బుజ్జగింపుతో వెనక్కి తగ్గి జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ గెలుపునకు పనిచేశారు...కాకినాడ రూరల్ టీడీపీ కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో కలిసి పిల్లి సత్యనారాయణమూర్తి ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని జనసేనకు చెందిన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పథకాలలో టీడీపీకి ఇవ్వవలసిన 50శాతం వాటాను ఇవ్వకుండా చేస్తున్నారని దానివల్ల కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నానే మనస్థాపంతో టీడీపీ ఇచ్చిన కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.. గడచిన 14 నెలలలో గెలిచిన ఎమ్మెల్యే నానాజీ కనీసం తమ వంక కూడా చూడకపోగా టీడీపీ కార్యకర్తలను, నాయకులను కానీ పట్టించుకునే పరిస్థితి కూడా లేదని పిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నానే బాధతో రూరల్ కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.నియోజకవర్గ అబ్జర్వర్గా ఉన్న రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఏకపక్ష నిర్ణయాలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కోఆర్డినేటర్గా ఉన్న కటకంశెట్టి సత్య ప్రభాకర్ (బాబీ) రూరల్ నియోజకవర్గం పార్టీలో విభేదాలు తీసుకొచ్చారని అన్నారు. తనను రాజకీయంగా ఎదగనివ్వకుండా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తప్పుడు రాజకీయాలను నిలువరించవలసిన స్థానంలో ఉన్న అబ్జర్వర్ కుడిపూడి గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పిల్లి ఆరోపించారు. తాను 40 ఏళ్ల క్రితం పార్టీలో చేరానని నేటికీ అదే పార్టీలో ఉన్నానని చెప్పారు. తాను చనిపోయిన తర్వాత కూడా టీడీపీ జెండా తనపై కప్పి శ్మశానానికి తీసుకెళ్లడమే తన చివరి కోరికని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లి సత్యనారాయణమూర్తి తన పదవికి రాజీనామా వ్యవహారంపై టిడిపి అధిష్టానం దృష్టి సారించింది.. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పిల్లి సత్యనారాయణ, అనంత లక్ష్మీ దంపతులను కలిసి చర్చించారు.. త్వరలోనే అన్ని సర్దుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు..

## రాజన్న సిరిసిల్ల లో స్కూళ్లకు సెలవు

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా భారీ వర్షంతో గురువారం స్కూళ్లకు సెలవు ప్రకటించారు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ. వర్షం కారణంగా వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులు లేక నిర్మానుష్యంగా మారింది. క్యూ లైన్లు బోసి పోయాయి. జన జీవనం స్తంభించింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495. కంట్రోల్ రూమ్ వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240

## మెదక్ జిల్లా ముంపు ప్రాంతాలను పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు

మెదక్

మాజీ మంత్రి హరీష్ రావు గురువారం నాడు జిల్లాలోని ముంపు ప్రాంతాలలో పర్యటించారు. రాజి పెట గ్రామం లో వరద ప్రవాహంలో గల్లంతు అయిన ప్రాంతాన్ని సందర్శించారు. రాజి పెట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు.

హరీష్ రావు మాట్లాడుతూ మెదక్, కామారెడ్డి వరద ప్రవాహంలో ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి మూసి సుందరీ కరణ, ఆటల పోటీల అంశంపై రివ్యూ చేస్తున్నారు. ఒక మంత్రి అయితే అత్యవసరమైతే తప్ప హెలికాప్టర్ వాడలేము అని అంటున్నారు. మెదక్ జిల్లా రాజాపేట్ వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు పోల్ ఎక్కి నాలుగైదు గంటలు గా సహాయం కోసం ఎదురుచూసారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్ళ ప్రాణాలతో దక్కేవారు. చనిపోయిన రెండు కుటుంబాలకు 25 లక్షల ఆర్థిక సహాయం చేయాలి. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి 25000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మెదక్

ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో వర్షం నీరు తాగుతున్నారు. ధూప్ సింగ్ తాండా ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.

## నేడు గ్రేట్ పాప్ సింగర్ మైకెల్ జాక్సన్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మైకెల్ జోసెఫ్ జాక్సన్ అమెరికాకు చెందిన ఒక ప్రముఖ సంగీత కళాకారుడు. ఇతను ఆగస్టు 29 , 1958న జన్మించారు.ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడుపోయిన ఆల్బం "థ్రిల్లర్" జాక్సన్ పాడినది. పది సంవత్సరాల వయసులో తన అన్నదమ్ములతో కలిసి పాడటం ఆరంభించిన జాక్సన్, నల్లజాతి వీళ్ళకు పైగా సంగీత ప్రపంచంలో ఒక భాగంగా ఉన్నాడు. 1970 ప్రాంతంలో జాక్సన్ పాప్ సంగీతాన్ని స్వాధీనం చేసుకున్నాడు. అమెరికాలోని శ్వేతజాతీయుల మద్దతు పొందిన మొదటి నల్ల జాతి సంగీత కళాకారుడు జాక్సన్.జాక్సన్ మొత్తం 13 గ్రామీ అవార్డులు గెలుచుకున్నాడు. 8 ఒకే రాత్రి 1984 లో గెలుచుకున్నాడు. జాక్సన్ పాడిన పాటలలో 13 పాటలు అమెరికాలో నంబర్ 1 గా నిలిచాయి. ప్రపంచ మొత్తంలో జాక్సన్ సీడీలు 750 మిలియన్ కాపీలు అమ్ముడుపోయినట్లు ఒక అంచనా. జాక్సన్ యుఎస్300మిలియన్ల దానధర్మాలు చేసాడు.కాని జాక్సన్ జీవితం వివాదాలతో కూడినది. 1990 నుండి జాక్సన్ ప్రజా సమ్మతి క్రమేణా కోల్పోతూ వచ్చాడు. 1988 నుండి 2005 వరకు జాక్సన్ తన నెవెర్లాండ్ రాంఛ్లో ఉన్నాడు. అక్కడ ఒక జూ, అమ్యూజ్మెంట్ పార్క్ కట్టించాడు. కేన్సర్ వంటి వ్యాధులు వచ్చిన పిల్లలను అక్కడికి అనుమతించేవాడు. 11 ఫిబ్రవరి 2008 నాడు జాక్సన్ థ్రిల్లర్ 25 అనే కొత్త ఆల్బం విడుదల చేసాడు. పాప్ రాజు జూన్ 25, 2009 న కార్డియాక్ అరెస్ట్ తరువాత ఊహించని విధంగా కన్నుమూశారు. అతని ఆకస్మిక మరియు విషాద మరణం మిలియన్ల మంది అతని మరణానికి సంతాపం ప్రకటించడంతో ప్రపంచవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేయగా, ఈ ఎన్నికల్లో 34 మంది సభ్యులకు 31 మంది సభ్యులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్, సహాయ ఎన్నికల అధికారి పెదాల సత్యనారాయ ణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా చిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్ష ఐక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త మ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, నందనవేని రాజేందర్, పెగడ రమేష్, ధారబోయిన నరసింహం, మేకల కొమురయ్య, సల్పాల సుమలత, తాత రాజు యాదవ్, మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు.

# పెద్దిరెడ్డికి షాక్...

తిరుపతి, ఆగస్టు 28,

ఏపీ ప్రభుత్వం సంచలనం నిర్ణయ తీసుకుంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాధవ రెడ్డికి షాకిచ్చింది. ఆయన వలసపల్లెలో ఎసైన్డ్ భూములను ఆక్రమించారని, నిషేధిత జాబితాలోని భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చర్యలు తీసుకున్నారు. మాధవ రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని కలెక్టర్ గుర్తించారు.. జూన్ 25న విచారణకు ఆదేశించారు. విచారణలో కొన్ని విషయాలు బయటపడ్డాయి.మాధవ రెడ్డి కుమారుడు వంకిరెడ్డి మోనిష్‌కుమార్‌రెడ్డి పేరు మీద 3.34 ఎకరాలను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు విచారణల తేలింది. ఇది సర్వే నెంబర్ 546/1లో జరిగింది.. అలాగే సర్వే నెంబర్ 546/2లో 5.38 ఎకరాలను మాధవ రెడ్డి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అక్కడ కల్యాణ మండపం, హోటల్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ విషయాలన్నీ విచారణలో తేలాయని కలెక్టర్ తెలిపారు. ఈ భూములను అప్పటి కలెక్టర్ అనుమతి లేకుండానే ఫ్రీహోల్డ్ చేశారని, ఆఖ పట్టా షరతులను ఉల్లంఘించారని విచారణలో తేలిందట. 'రద్దు చేసిన రిజిస్ట్రేషన్ భూముల వివరాలను నిషేధిత ఆదేశాల పుస్తకంలో నమోదు చేయాలి' అని మదనపల్లె మండల తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.ఈ క్రమంలో మాధవ రెడ్డికి సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మంగళవారం జిల్లా రిజిస్ట్రార్‌ను కలిసి ఈ విషయమై మాట్లాడారు. అలాగే ఆ భూములపై ఎలాంటి లావాదేవీలు జరగకుండా చూడాలని.. నివేదిక సమర్పించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కోరారు. వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేసి, ఆ భూములను ప్రభుత్వ భూములుగా లేదా అసైన్డ్ భూములుగా గుర్తించాలని సూచించారు. మాధవ రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు, బినామీల పేర్ల మీద ఉన్న భూములను కూడా గుర్తించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మాధవ రెడ్డి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు తగలబెట్టిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మాధవ రెడ్డి భూములపై కలెక్టర్ చర్యలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# నేడు జాతీయ క్రీడా దినోత్సవం-హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హాకీ వీరుడుగా, హాకీ మాంత్రికుడుగాప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేజర్ ధ్యాన్ చంద్ 29 ఆగస్టు 1905న ప్రయాగలో జన్మించారు. ఆయన జయంతి రోజుని జాతీయ క్రీడా దినంగా మనం జరుపుకుంటాం.1926 నుంచి 1948 వరకు 22 సంవత్సరాలలో ఆయన కెరీర్‌లో 400 అంతర్జాతీయ గోల్స్ కలిపి మొత్తం 1,000 గోల్స్ సాధించాడు. ధ్యాన్ చంద్ నాయకత్వంలో, భారత హాకీ జట్టు అనేక విజయాలు సాధించింది. ఆయన 1928, 1932, 1936లో భారతదేశానికి 3 ఒలింపిక్ బంగారు పతకాలు సాధించంలో ముఖ్య పాత్ర పోషించాడు. మూడు సార్లు వరుసగా ఒలింపిక్ బంగారు పతకాన్ని గెలుచుకొని తన పేరు చరిత్ర పుటలలో ఎక్కించుకున్నారు.తన క్రీడా పాటవంద్వారా ప్రపంచదేశాలలో భారత విజయ పతాకాన్ని రెపరెపలాడించినధ్యాన్ చంద్ జీవిత విశేషాలను కొన్నింటినిగుర్తుచేసుకుందాం.1928లో ఆమ్స్టర్ డ్యాం, 1932 లాస్ ఏంజిల్స్, 1936 బెర్లిన్ ఒలంపిక్ క్రీడలలో ధ్యాన్ చంద్ నాయకత్వంలోని హాకీజట్టుస్వర్ణపతకాలను సాధించింది. ఈ క్రీడలలో జరిగినమొత్తం 48 మ్యాచ్ లనూ భారత హాకీ జట్టుగెలుపొందడం విశేషం. భారత హాకీజట్టుకి ప్రపంచంలో 20 ఏళ్ళ పాటుఎదురే లేకపోయింది. భారత్ తో తలబడిన అన్ని మ్యాచ్లలోనూ అమెరికా అతి ఘోరంగా పరాజయం పాలయ్యింది. ఇదిజీర్ణించుకోలేని అమెరికా కొన్నేళ్ళ పాటు దేశంలో హాకీనినిషేధించింది. ఇంతకన్నా అద్భుత విజయం ప్రపంచక్రీడారంగంలో ఇంకేముంటుంది?జర్మన్ తో జరిగిన ఒక మ్యాచ్ లో జర్మన్ గోల్ కీపర్ధ్యాన్ చంద్ ని బాగా గాయపరిచాడు. ఇందుకు తగినవిధంగా బదులు తీర్చుకోవాలని ధ్యాన్

చంద్ తనజట్టుకి సూచించేడు. అంతే .. ప్రతిసారీ బంతిని భారతజట్టు గోల్ దాకా తీసుకువెళ్ళి గోల్ చెయ్యకుండావదిలేసింది. భారత క్రీడాకారులుఇలా చెయ్యడంతో జర్మన్ క్రిడాకారులకు, జర్మన్ ప్రేక్షకులకు తలకొట్టేసినట్లయ్యింది. జర్మన్ నియంత హిట్లర్ ఆఆటను ప్రత్యక్షంగా తిలకిస్తున్నాడు. హిట్లర్ సాక్షిగా జర్మన్ ఆటగాళ్ళను సవాలు చేయడం అక్కడున్నవారందరినీ ఆశ్చర్యపరిచింది.ధ్యాన్ చంద్ చూపిన తెగువ హిట్లర్ ని ఆకర్షించింది.ధ్యాన్ చంద్ కి జర్మన్ నియంత హిట్లర్ వీరాభిమాని. తనదేశం తరఫున ఆడమనీ, జర్మన్ పౌరసత్వం ఇస్తాననీ, కోరినంత ధనం ఇస్తాననీ, తన సైన్యంలో పెద్దహోదా ఇస్తాననీ హిట్లర్ ధ్యాన్ చంద్ ని ఆహ్వానించాడు. కానీధ్యాన్ చంద్ తాన దేశం కోసమే గాని డబ్బు కోసంఆడటంలేదనీ చెప్పి హిట్లర్ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. మనదేశానికి స్వాతంత్ర్యం రాక ముందే భారతజయకేతనాన్ని దేశం వెలుపల

(జర్మనీలో)ఎగురవేసిన ఏకైక భారతీయుడు ధ్యాన్ చంద్. మన దేశాన్నిపరిపాలిస్తున్న బ్రిటిష్ వారు మన పతాకాన్ని ఇతర దేశాలకుతీసుకెళ్ళనిచ్చేవారు కాదు. కానీ ధ్యాన్ చంద్ ఎవరు గుర్తించకుండా తన నైట్ డ్రెస్ లో జెండాని దాచి జర్మనీలోఎగురవేయడానికి తీసుకెళ్ళాడు. ఇందుకుఎంతో ధైర్యం కావాలి.

# కోర్టు మెట్లు ఎక్కుతున్న ఎమ్మెల్సీలు

ఏలూరు, ఆగస్టు 28,

ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి చర్చకు వచ్చింది. ఎన్నికల ఫలితాల తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. తమ ఎమ్మెల్సీ పదవులకు సైతం రాజీనామాలు ప్రకటించారు. మండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలను పంపించారు. అయితే ఏడాది అవుతున్న ఆ రాజీనామాలను ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నారు. అయితే తాజాగా జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ.. హైకోర్టును ఆశ్రయించారు. ఏపీలో ఎమ్మెల్సీ రాజీనామా వ్యవహారం హైకోర్టుకు చేరింది. తన రాజీనామాను ఆమోదించాలని కోరుతూ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. తాను గతేడాద నవంబర్ 23న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని.. ఈ మేరకు శాసనమండలి ఛైర్మన్‌కు లేఖ సమర్పించానని కోర్టుకు తెలిపారు. అయితే, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని హైకోర్టును ఆశ్రయించానన్నారు. చట్ట ప్రకారం తన రాజీనామాను ఆమోదించేలా ఆదేశించాలని కోరారు.. దీంతో అదే బాటలో మిగతా ఎమ్మెల్సీలు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జాకీయాఖానం రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఏవైనా బిల్లులు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించాలని జగన్మోహన్ రెడ్డి భావించారు. అక్కడే కూటమి కొత్త ఎత్తుగడ వేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలకు రాజీనామా చేయించి.. వారి స్థానంలో కూటమి నేతలతో ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలని చూసింది. తద్వారా శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెక్ చెప్పాలని భావించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలి చైర్మన్ మోసేన్ రాజు దీనికి అడ్డుపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం పొందితే.. మండలి మొత్తం కూటమి చేతుల్లోకి వెళ్లిపోతుందని భావించి.. ఆ రాజీనామాలను ఆమోదించకుండా పెండింగ్లో పెట్టారు. ఏడాదికాలంగా తొక్కి పెట్టారు.శాసనమండలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత 38 మంది వరకు ఎమ్మెల్సీల మద్దతు ఉండేది. తెలుగుదేశం పార్టీ ప్రాతినిధ్యం తక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో చాలామంది ఎమ్మెల్సీలు వైసిపికి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేనకు దగ్గరయ్యారు. అటువంటివారు రాజీనామా చేసినా ఇంతవరకు ఆమోదానికి నోచుకోలేదు. కూటమితో ఒప్పందం చేసుకున్న చాలామంది ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామా ఆమోదానికి నోచుకుని ఉంటే టిడిపి తో పాటు జనసేనలో చేరేవారు. కానీ వైసీపీకి చెందిన మండలి చైర్మన్ అడ్డుపడుతున్నారు. దీంతో పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి పొలిటికల్ డిఫెన్స్ లో ఉన్నారు. అటు మర్రి రాజశేఖర్ పరిస్థితి అలానే ఉంది. జయ మంగళం వెంకటరమణ మాత్రం జనసేనలో చేరారు. ఆయన టిడిపి నుంచి వైసీపీలో ఎన్నికలకు ముందు చేరారు. వైసిపి ఓడిపోవడంతో జనసేనలో చేరారు. తన రాజీనామాను ఆమోదించాలని తాజాగా ఆయన కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇస్తే మాత్రం.. మిగతావారు సైతం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. చూడాలి మరి ఎలాంటి తీర్పు వస్తుందో?

# తిరుపతికి మరో వందే భారత్ ట్రైన్

విశాఖపట్టణం, ఆగస్టు 28

దేశ వ్యాప్తంగా కేంద్రం వందేభారత్ రైళ్లను నడుపుతోంది.. ప్రధాన నగరాల మధ్య ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో నడుస్తున్నాయి. అయితే కేంద్రం డిమాండ్ ఉన్న మార్గాల్లో కొత్తగా వందేభారత్ రైళ్లను ఏర్పాటు చేస్తోంది.. అలాగే రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతిపాదనల్ని కూడా పరిగణలోకి తీసుకుని ఆయా రాష్ట్రాలకు వందేభారత్ రైళ్లను కేటాయిస్తున్నారు. ఇటీవల పలు వందేభారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మరికొన్ని రూట్లలో కూడా వందేభారత్ రైళ్ల ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఏపీ నుంచి రెండు కొత్త వందేభారత్ రైళ్లు నడపాలని ప్రతిపాదిస్తున్నారు.ఏపీలోని విశాఖపట్నం- బెంగళూరుకు మధ్య కొత్త రైళ్లు, విశాఖపట్నం-తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని కేంద్రాన్ని కోరామన్నా ఎంపీ శ్రీ భరత్. ఈ కొత్త వందేభారత్, కొత్త రైళ్ల ప్రతిపాదనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. అంతేకాదు మంగళపాలెం దగ్గర ఆర్‌యూబీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు.. అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు సానుకూలంగా ఉన్నట్లు చెప్పారు. విశాఖపట్నం రైల్వే జోన్‌కు సంబంధించిన కార్యకలాపాలు త్వరలో మొదలవుతాయని తెలియజేశారు. అంతేకాదు విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని.. ఎవరూ నమ్మొద్దని కోరారు. విశాఖపట్నం-తిరుపతి వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే తిరుమల వెళ్లే భక్తులకు పండగే.మరోవైపు విజయనగరం జిల్లాలో ఉన్న శృంగవరపుకోట (ఎస్ కోట) నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపాలని ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసి పంపినట్లు ఎంపీ శ్రీ భరత్ తెలిపారు. ఈ నిర్ణయంపై సానుకూల స్పందన వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలను క్లియర్ చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు అందజేశామన్నారు. 'దక్షిణ భారత నోడల్ హబ్‌గా విశాఖపట్నంలో డిజేబిలిటీ స్పోర్ట్స్ సెంటర్, మార్షల్ ఆర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదన పంపించాము' అన్నారు.విశాఖపట్నం నుంచి ఒకటి, రెండు వందేభారత్ రైళ్లను నడపాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. విశాఖపట్నం నుంచి బెంగళూరు, విశాఖపట్నం నుంచి చెన్నైకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను నడపాలని గతంలో కోరారు. ముఖ్యంగా విశాఖపట్నం నుంచి బెంగళూరుకు, విశాఖపట్నం నుంచి తిరుపతికి వందేభారత్ రైలు నడపాలని కోరుతున్నారు. మరి ఈ ప్రతిపాదనలపై రైల్వేశాఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. వీటితో పాటుగా పలు రైల్వే స్టేషన్‌లలో ప్రస్తుతం ఏపీ మీదుగా నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కూడా రైల్వేమంత్రిని కోరారు. ఇప్పటికే హిందూపురం రైల్వే స్టేషన్‌లో కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైలు ఆగేందుకు రైల్వేమంత్రి అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే.

# తెలంగాణను వీడని వానలు

## రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

**అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు**

**నీట మునిగిన 200 ఎకరాల పంట**

**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం**

**నదిలో చిక్కుకున్న గొర్రెలను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్**

అభి మీడియా, తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి : అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలు ఉమ్మడి మెదక్ జిల్లాను అతలాకుతలం చేశాయి. సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో అత్యధికంగా 23.5 సెంటిమీటర్ల వర్షం కురిసింది. కుండపోత వర్షానికి గౌరారంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్గల్, ములుగు, గజ్వేల్ ప్రాంతాల్లో చెరువు కుంటలు పొంగి పొరడడంతో వర్షం నీరు రహదారులపై చేరి రాకపోకలకు కొంతసేపు ఇబ్బంది ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాలు పూర్తిగా నీటమునిగాయి. వాగుల ఉద్ధృతికి పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి.

కరీంనగర్

నీట మునిగిన 200 ఎకరాల పంట

దుబ్బాక మండలంలోని కూడవెల్లి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గజ్వేల్ శివారులోని హల్దీ వాగు ఉప్పొంగుతోంది. శివ్వంపేట మండలం పాంబండ వద్ద నిర్మించిన రహదారి కొట్టుకుపోయింది. హల్దీ ప్రాజెక్టు ఉద్ధృతితో కొప్పులపల్లి-హకీంపేట మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నర్సాపూర్ మండలం కాజీపేట గ్రామంలోని మోతుకులకుంటకు భారీగా వరద చేరగా అధికారులు గండికొట్టి నీటిని దిగువకి విడుదల చేస్తున్నారు. శివ్వంపేట, నరసాపురం మండలంలో చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి. అల్లాదుర్గంలో బట్టికుంట చెరువు కట్ట తెగడంతో దాదాపు 200 ఎకరాల్లో పంటనీట మునిగింది.

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్‌పల్లిలో కట్టు కాల్వ తెగిగ్రామం నుంచి వర్షపునీరు ప్రవహించింది. తూప్రాన్‌లో పలు కాలనీలు జలమయం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వాసర్ వాగులో వరద ఉధృతికి కారు కొట్టుకు పోయింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రోడ్డుపై వాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు ఎవరూ అటు వైపు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ఉధృతంగా ప్రవహిస్తోంది. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. నారాయణపేట జిల్లాలో కురుస్తున్న వర్షాలకి, వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండారెడ్డిపల్లి చెరువు మత్తడి పోస్తోంది. జిల్లా కేంద్రంలోని వాగు ఉద్ధృతికి ఊట్కూరు మండలంలోని అమీన్ పూర్, పగిడిమారి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మంగపేటలోని రోడ్లు, పలు కాలనీలు జలమయమయ్యాయి. మంచిర్యాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జోరువానలకు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.

సురక్షిత ప్రాంతాలకు తరలింపు :

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో వర్షాలు దంచికొట్టాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి సింగరేణి డివిజన్ లోని కాకతీయ ఖని-2, 3 ఉపరితల గనుల్లో ఒక షిఫ్టు నడిచే పరిస్థితి లేక బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఏటూరునాగారం-కమలాపూరం మధ్య జీడివాగు ఉద్ధృతి పెరిగింది. పలు చోట్ల ఇళ్లలోకి భారీగా నీరు చేరడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలకు తాడ్వాయిలో మహిళ మృతి చెందింది. వరద బాధిత ప్రాంతాలతో పాటు మేడారంలో జంపన్నవాగు, రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉద్ధృతిని మంత్రి సీతక్క పరిశీలించారు. భారీవర్షాలు కురుస్తున్నందున ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ముంబై సమీపంలో పెను విషాదం.. భవనం కూలి 14 మంది మృతి!

విరార్‌లో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

పక్కనే ఉన్న చాల్‌పై పడిన అపార్ట్‌మెంట్ శిథిలాలు

గతంలోనే ప్రమాదకరమైనదిగా ప్రకటించిన మున్సిపల్ అధికారులు

రాత్రంతా కొనసాగిన ఎన్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు

శిథిలాల కింద మరికొందరు వుండచ్చనే ఆందోళన

మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ముంబై సమీపంలోని విరార్ ప్రాంతంలో నాలుగంతస్తుల నివాస భవనం ఒకటి కుప్పకూలిన ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది.సుమారు పదేళ్ల క్రితం నిర్మించిన ఈ భవనాన్ని 'అత్యంత ప్రమాదకరమైనది'గా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గతంలోనే గుర్తించి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది. శిథిలాల కింద ఇంకా 10 నుంచి 11 మంది వరకు చిక్కుకొని ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

# రేవంత్ రెడ్డి రూపంలో విగ్రహం తొలగించిన పోలీసులు

హైదరాబాద్

హబీబ్ నగర్ బోయగూడ కామన్ లో రేవంత్ రెడ్డి రూపంలో ఉన్న విగ్రహంను పోలీసులు తొలగించారు. బుధవారం రాత్రి పూజకు ముందు అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన మండపం దగ్గరకు సౌత్ వెస్ట్ డీసీపీ విజయ్ కుమార్ వెళ్లారు. భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ నిర్వాహకుడు సాయి కుమార్ ను పోలీసులు హెచ్చరించారు. ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఈ మండపాన్ని ఏర్పాటు చేసాడు. రేవంత్ రెడ్డి రూపం విగ్రహం తొలగించి మరో విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. దాంతె రేవంత్ రెడ్డి రూపంలో విగ్రహం మార్చి మరో విగ్రహం నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్నారు. రేవంత్ రెడ్డి రూపంలో

విగ్రహం ఏర్పాటు చేయడంతో పలు అభ్యంతరాలు వచ్చాయి. ఎమ్మెల్యే రాజాసింగ్ హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేసారు.

# బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గోనాలి: కేటీఆర్

హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి (ఃఖీూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇతర సీనియర్ నేతలతో కేటీఆర్ మాట్లాడారు.

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలపై కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమైందని ధ్వజం ఎత్తారు. కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వర్ష సూచన ఆధారంగా అనేక సూక్ష్మమైన అంశాలపై దృష్టి పెట్టేవాళ్ళం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, విభాగాలతో నిరంతర సమన్వయం చేసుకుంటూ పనిచేసేవాళ్ళమని అన్నారు. దురదృష్టవశాత్తు, ఈ ప్రభుత్వం మనం స్పందించి ఒత్తిడి తీసుకువచ్చే వరకు కూడా పెద్దగా స్పందించడం లేదని అన్నారు. ప్రజల వెంట నిలబడే పార్టీ మనది కాబట్టి, కార్యకర్తలు ప్రజల కష్టాల్లో అండగా నిలబడాలి. కార్యకర్తల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరూ సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలి. వరదల్లో చిక్కుకున్న వారికి, వర్షాల వల్ల నష్టపోయిన వారికి తక్షణ సహాయం అందించాలి. తీవ్రమైన వరద ఉన్నచోట

ఆహారం, తాగునీరు వంటి నిత్యావసరాలు అందించాలి. బురద నిండిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైతే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, వ్యాధులు ప్రబలకుండా చూడాలని అన్నారు.

మనం చేసే ప్రతి సహాయకార్యాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్ళి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.

# రామగుండం లో భారీ వర్షం

రామగుండంపెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రామగుండం లోని 1,2,3,5, ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి కి ఆటంకం ఏర్పడింది. క్వారీలోకి నీరు చేరాయి, క్వారీకి వెళ్లే రోడ్లన్ని బురదమయం కావడంతో సుమారుగా రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి విఘాతం కలిగింది.

# అసెంబ్లీలో కాళేశ్వరం ఫైట్...

హైదరాబాద్, ఆగస్టు 28

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభ తేదీ ఖరారైంది. ఈ నెల 30 నుంచి.. అసెంబ్లీ తాజా సెషన్ మొదలవబోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. కాళేశ్వరం కమిషన్ నివేదిక మీద కూడా ఈసారి చర్చించబోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఈపాటికే రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. దాని మీద కేబినెట్‌లో డిస్కషన్ జరిగింది. అసెంబ్లీలో చర్చకు పెట్టాలని ఆ సందర్భంగానే డిసైడ్ అయ్యారు ప్రభుత్వ పెద్దలు. రాష్ట్రంలో ఓ వైపు స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ పరిస్థితు?లలో? అసెంబ్లీ సమావేశాలు పెడతారా..? లేదా..? అనే మీమాంస ఉండేది. కానీ? 29న కేబినెట్ మీటింగ్, 30నుంచి అసెంబ్లీని సమావేశ పరచాలని డిసైడ్ అయ్యింది రేవంత్ సర్కార్. కాళేశ్వరం కమిషన్..మొత్తం 665 పేజీల నివేదిక ఇచ్చింది. దాన్నే సభలో ప్రవేశ పెట్టాలనుకుంటోందట ప్రభుత్వం.కాళేశ్వరం కమిషన్ నివేదిక పూర్తి డాక్యుమెంట్‌ను సభ్యులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. సభలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు ప్రతులు ఇచ్చి? అందరి అభిప్రాయాలు సేకరించాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో అధికార పార్టీతో పాటు మిత్రపక్షం సీపీఐ, విపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఉన్నాయి. ఈ క్రమంలోనే? కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదిక పై తదుపరి చర్యల కోసం అన్ని పార్టీల అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించుకున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని పార్టీల అభిప్రాయాలకు అనుగుణంగా విచారణకు ఆదేశించాలని భావిస్తోందట ప్రభుత్వం. కాంగ్రెస్, సీపీఐ, ఎంఐఎం పార్టీలు కమిషన్ నివేదిక ప్రకారం పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. బీజేపీ మాత్రం.. సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేస్తోంది. అటు బీఆర్ఎస్ మాత్రం?ఇప్పటికే కమిషన్ నివేదికపై హైకోర్టు మెట్లెక్కింది.రిపోర్ట్ పేరుతో ఈ ప్రభుత్వం కేసీఆర్ ఇమేజ్ ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నారు గులాబీ నాయకులు. అసలా నివేదికను రద్దు చేయాలంటూ కోర్టుకు వెళ్ళారు. కానీ? కోర్ట్‌లో ఃఖీు కి చుక్కెదురైంది. నివేదికపై సభలో చర్చిస్తామని ప్రభుత్వం కోర్ట్‌కు చెప్పినట్టుగానే.. 30 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరుగుతుందని అంటున్నారు. అటు బీఆర్ఎస్ కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టే నివేదికపై సీరియస్ గానే చర్చించాలనుకుంటున్నట్టు సమాచారం. అదే స్థాయిలో సీఎం రేవంత్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కూడా ప్రిపేర్ అవుతున్నారట. ఐతే.. బీఆర్ఎస్ నుంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వస్తారా..? లేదంటే యధావిధిగా?హరీష్‌రావు, కేటీఆర్‌తోనే బండి లాగించేస్తారా అన్న విషయంలో మాత్రం ఆ పార్టీ వైపు నుంచి ఇంకా క్లారిటీ రాలేదు. ఇప్పటి వరకు కేసీఆర్ సభకు పూర్తిస్థాయిలో వచ్చింది లేదు. దీంతో కాళేశ్వరంపై చర్చకు అయినా వస్తారా..? లేదా అన్నది చూడాలంటున్నారు పరిశీలకులు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చించాక రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఇక్కడి స్థాయిలోనే విచారిస్తారా? లేక కేంద్ర దర్యాప్తు సంస్థల దాకా వెళ్తారా అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# భారీ వర్షాలకు సిద్దిపేట జిల్లా అతలాకుతలం

సిద్దిపేట

భారీ వర్షాలకు సిద్దిపేట జిల్లా అతలాకుతలం అయింది. మిరుదొడ్డి (మం) రుద్రారం గ్రామాన్ని వరద ముంచెత్తింది. గ్రామానికి వెళ్లే రెండు దారులు బంద్ అయ్యాయి. జలదిగ్బంధంలో తొగుట (మం) వెంకట్రావుపేట గ్రామం చిక్కుకుంది. గ్రామానికి వచ్చే మూడు దారులు బంద్ అయ్యాయి. తొగుట (మం) లింగపూర్ వద్ద మల్లన్నసాగర్ కాలువ తెగిపోయింది. పంట పొలాలు నీట మునిగాయి. రోడ్లపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. చేర్యాలలో తాడూరు వాగు ఉధృతికి ఏడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల వద్ద ఉన్న పశువులను రక్షించేందుకు వెళ్లి ఏడుగురు రైతులు వరదల్లో చిక్కుకున్నారు. అక్బర్ పేట భూంపల్లి (మం) పోతారెడ్డిపేటలో పొలానికి వెళ్లి వాగులో ముగ్గురు రైతులు చిక్కుకున్నారు. రాత్రంతా వాగులోనే రైతులు గోపాల్, సుదర్శన్, రాజు వుండిపోయారు. ఊర చెరువు పొంగడంతో ప్రజ్ఞాపూర్-గజ్వేల్ ప్రధాన రహదారిపై వర్షపు

నీరు నిలిచింది. ప్రజ్ఞాపూర్ వద్ద హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారిపై వర్షపు నీరు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించింది. మర్కుక్ లో కొండపోచమ్మ సాగర్ కాలువ కొట్టుకుపోయింది. తోగుట (మం) చందాపూర్ గ్రామంలో ఇండ్లలోకి వరద నీరు చేరింది. దాంతో గ్రామస్తులు రాత్రంతా జాగారం చేసారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

యాదాద్రి

ఆత్మకూర్ (ఎం) మండలంలోని మోరిపిరాల బిక్కేరు వాగు లోలెవెల్ కాజ్ వే పై రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నీరు ప్రవహిస్తుంది. ఒక ద్విచక్ర వాహనదారుడు నీటి ప్రవాహాన్ని అంచనా వేయకుండా దాటడానికి ప్రయత్నించడంతో వరద ఉధృతికి మధ్యలో వాహనం ఆగిపోయింది. స్థానికులు తక్షణం స్పందించి బయటికి లాగారు.

# విజయ్‌ను చుట్టుముడుతున్న కేసులు

చెన్నై, ఆగస్టు 28,

తమిళనాడు భవిష్యత్తును సమూలంగా మార్చడానికి రాజకీయాల్లోకి వచ్చారు టీవీకే అధినేత విజయ్. తమిళ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడిగా విజయ్ కి పేరుంది. రజనీకాంత్ తర్వాత ఆ స్థాయిలో అతనికి అభిమానుల ప్రోత్సాహం ఉంది. అందువల్లే అతడు టీవీకే పేరుతో ఒక పార్టీని ఏర్పాటు చేశాడు. గతంలో ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించిన అతడు.. ఇటీవల మానాడు పేరుతో మధురైలో భారీ సభను నిర్వహించాడు. ఈ సభకు భారీ ఎత్తున జనం వచ్చారు. సోషల్ మీడియా, మీడియాలో టీవీకే బహిరంగ సభ సరికొత్త రికార్డులు నెలకొల్పింది.. రికార్డు స్థాయిలో విజయ్ ప్రసంగాన్ని నెటిజన్లు వీక్షించారు.మధురై లో నిర్వహించిన మానాడు సభలో విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో అనేక వివాదాలకు కారణమయ్యాయి. అధికార డిఎంకె, అన్నా డీఎంకే, బిజెపి నాయకులు విజయ్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు కూడా విజయ్ ని విమర్శిస్తున్నారు. ఏమాత్రం అనుభవం లేకుండా అడ్డగోలుగా అలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగానే విజయ్ పై తమిళనాడులో కేసు నమోదు అయింది. మధురై లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న క్రమంలో.. విజయ్ అభిమానులకు అభివాదం చేస్తుండగా.. కొంతమంది విజయ్ వద్దకు వచ్చారు. బౌన్సర్లు వారిపై దాడి చేసి కిందికి తోసి వేశారు. అందులో ఒక అభిమాని కిందపడ్డాడు. అతడికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో శరత్ కుమార్ అనే అభిమాని పోలీస్ స్టేషన్లో టీవీకే అధినేతకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు అయింది. బౌన్సర్లపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు.ఇటీవల కేంద్రం ఒక చట్టం తీసుకొచ్చింది. కేసులు ఉన్నవాళ్లు పదవుల్లో కొనసాగే అవకాశం లేదని ఆ చట్టం ఉద్దేశం. దీనిని కేంద్ర హోం శాఖ మంత్రి ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. దీనిపై విపక్ష నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇలాంటి చట్టం వచ్చిన నేపథ్యంలో విజయ్ పై కేసు నమోదు కావడం సంచలనం కలిగిస్తోంది. ఒకవేళ ఇటువంటి కేసులు ఇలా నమోదు అవుతూ ఉంటే విజయ్ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడుతుందని విశ్లేషకులు అంటున్నారు. మరికొందరేమో ఇలాంటి కేసులు ఆయన రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయలేవని.. ఇవన్నీ సర్వ సాధారణమని పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ విజయ్ మీద కేసు నమోదు కావడం పట్ల ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదంతా కుట్ర అని చెబుతున్నారు. వీటన్నింటిని విజయ్ ఛేదించుకొని బయటపడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

=====================

# ఇప్పుడు చైనాపై పడుతున్న ట్రంప్

న్యూఢిల్లీ, ఆగస్టు 28,

అమెరికాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఇప్పటికే చాలా దేశాలపై సుంకాల మోతమోగించారు. భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ఇక ఇప్పుడు చైనాపై పడ్డడు ట్రంప్. చైనా ప్రపంచ రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ ఉత్పత్తిలో సుమారు 90% వాటాను నియంత్రిస్తుంది. ఈ మ్యాగ్నెట్స్ ఆటోమోటివ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి కీలక పరిశ్రమలకు అత్యవసరం. అమెరికా వంటి దేశాలు ఈ సరఫరాపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి, ఇది చైనాకు వాణిజ్య చర్చల్లో బలమైన పైచేయిని ఇస్తుంది. చైనా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలను కఠినం చేసింది, దీనిని అమెరికా టారిఫ్‌లకు ప్రతీకారంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ 200% టారిఫ్ విధిస్తామని హెచ్చరించారు.ట్రంప్ హెచ్చరికను చైనాపై ఒత్తిడి తెచ్చే వ్యూహంగా చూడవచ్చు. 'మాకు మ్యాగ్నెట్స్ ఇవ్వకపోతే 200% టారిఫ్ విధిస్తాం' అని ఆయన పేర్కొన్నారు, అయితే 'ఈ సమస్య రాదని భావిస్తున్నాం' అని సమస్యను తగ్గించే ప్రయత్నం కూడా చేశారు. గట్టి హెచ్చరికలతో ఒత్తిడి చేయడం, అదే సమయంలో చర్చలకు తలుపులు తెరిచి ఉంచడం ట్రంప్‌కు అలవాటైంది. బీజింగ్‌లోని ఓ థింక్‌ట్యాంక్ అధ్యక్షుడు హెన్రీ వాంగ్ ఈ హెచ్చరికలను 'బ్లఫింగ్'గా అభివర్ణించారు, ట్రంప్ చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు పెద్దగా మాట్లాడుతున్నారని సూచించారు. 2025 ఆరంభంలో అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. రెండు దేశాలు ఒకదానిపై ఒకటి మూడంకెల టారిఫ్‌లను విధించాయి, జూన్5లో లండన్‌లో జరిగిన చర్చల్లో టారిఫ్‌లను తగ్గించేందుకు ఒప్పందం కుదిరింది, అమెరికా టారిఫ్‌లను 55%కి, చైనా 10%కి తగ్గించింది. ఈ ఒప్పందం నవంబర్ 10 వరకు కొనసాగనుంది, అయితే రేర్ ఎర్త్ సరఫరా నియంత్రణలపై వివాదం ఇంకా కొనసాగుతోంది.చైనా ఇప్పటివరకు ట్రంప్ హెచ్చరికలపై స్పష్టమైన స్పందన ఇవ్వలేదు. జూన్ 2025లో జరిగిన ఒప్పందంలో భాగంగా, చైనా ఆరు నెలలపాటు రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలను సడలించింది, అయితే సైనిక అవసరాలకు కావాల్సిన కొన్ని ప్రత్యేక రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్‌పై ఎగుమతి ఆంక్షలను కొనసాగిస్తోంది. ఈ విషయంలో చైనా తన ఆధిపత్యాన్ని ఆయుధంగా ఉపయోగిస్తోందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. చైనా వ్యూహం దీర్ఘకాలంలో అమెరికా, దాని మిత్ర దేశాలను ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. దీంతో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు అమెరికా ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టింది. ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా వంటి దేశాలతో సహకారం ద్వారా రేర్ ఎర్త్ సరఫరాను బలోపేతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలోని ఎంపీ మెటీరియల్స్ వంటి కంపెనీలు స్థానిక ఉత్పత్తిని పెంచేందుకు పెట్టుబడులు పెడుతున్నాయి,మొత్తంగా మొన్నటి వరకు భారత్‌పై భారీగా సుంకాలు విదించిన ట్రంప్.. ఇప్పుడు చైనాను బెదిరిస్తున్నారు. ఇదే సమయంలో చైనాకు భయపడుతున్నారు. రష్యా ఆయిల్ విషయంలో భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. చైనా దిగుమతి చేసుకుంటున్నా దాని జోలికి మాత్రం వెళ్లడం లేదు. తాజాగా 200% టారిఫ్ హెచ్చరిక చేసి కూడా ఆ పరిస్థితి రాదంటూ వ్యాఖ్యానించడం కూడా చైనాతో కయ్యానికి ట్రంప్ భయపడుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# కేసీఆర్ కు ఏమైంది...

హైదరాబాద్, ఆగస్టు 28,

తెలంగాణ రాజకీయాలలో గులాబీ దళపతి కేసీఆర్ ది ప్రత్యేకమైన ముద్ర. ముఖ్యంగా గడచిన పది సంవత్సరాలలో ఆయన తెలంగాణ రాజకీయాలను శాసించారు. తెలంగాణ రాజకీయాలను శ్వాసించారు. దక్షిణాది నుంచి ఏకంగా దేశ రాజకీయాలలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని అనుకున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే కెసిఆర్ ఈ సమయానికి దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించేవారు. కానీ ఆయన అనుకున్నవి నెరవేరలేదు కాబట్టి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షానికి మాత్రం పరిమితమయ్యారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కూడా ఆయన వేలు పెట్టారు. కానీ అక్కడ కూడా ఆయన ఊహించని ఫలితమే వచ్చింది.తెలంగాణలో 2023 లో జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ ఊహించని ఫలితం వచ్చింది. దానికి తోడు ఆయన కామారెడ్డిలో పోటీ చేసి ఓడిపోయారు. అంతేకాదు తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరే క్రమంలోనే ఆయన తన ఇంట్లో కాలు జారిపడ్డారు. ఆ సమయంలో ఆయన కాలు ఫ్రాక్చర్ అయింది. కొంతకాలం ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం శస్త్ర చికిత్స చేయించుకుని శాసనసభలోకి అడుగుపెట్టారు. శాసనసభకు ఆయన రెండు మూడు పర్యాయాలకు మించి ఎక్కువ హాజరు కాలేదు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ కర్ర పట్టుకొని కేసీఆర్ ప్రసంగించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇక మధ్య మధ్యలో కెసిఆర్ తరచూ అనారోగ్యానికి గురి కావడం.. పరీక్షలు చేయించుకోవడం పరిపాటిగా మారిపోయింది.ఇటీవల కూడా గులాబీ దళపతి అనారోగ్యానికి గురయ్యారని వార్తలు వచ్చాయి. ఆయన రక్తంలో సోడియం నిలువలు పెరిగిపోయాయని.. వైద్యులు బయటికి వెల్లడించారు. వైద్యుల బృందం నేరుగా ఆయన ఉన్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించారని.. కెసిఆర్ ఆరోగ్యానికి పెద్దగా ఇబ్బంది లేదని గులాబీ మీడియా వెల్లడించింది. దీనికి తోడు కొంతకాలంగా కేసీఆర్ కుటుంబంలో రాజకీయంగా విభేదాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు.. గులాబీ పార్టీ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయంగా విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. లేఖల లీకులు, కార్మిక సంఘ గౌరవ అధ్యక్ష పదవి నుంచి జాగృతి అధినేత్రిని తొలగించడం వంటి పరిణామాలు ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సోదరి సోదరుల మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడిందని తెలుస్తోంది. దీనిని గులాబీ మీడియా ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరుగుతోంది అదేనని సమాచారం.ఎంత అనారోగ్యానికి గురైనప్పటికీ కెసిఆర్ ముఖంలో కొద్దిగా తేడా ఉండేది కాదు. పైగా ఆయన నిబ్బరంగా ఉండేవారు.



కానీ తన సతీమణితో కలిసి గణపతి చవితి వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ఫోటోలో కేసీఆర్ అంతగా ఆరోగ్యంగా ఉన్నట్టు కనిపించడం లేదు. ఆయన ముఖం కూడా కాస్త నల్లగా మారిపోయింది. అంతేకాదు ముఖంలో కళ కూడా కనిపించడం లేదు. రాజకీయంగా కుటుంబ సభ్యుల మధ్య చోటు చేసుకుంటున్న వివాదాలు.. అనారోగ్య సమస్యలు గులాబీ దళపతిని ఇలా మార్చేస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే గులాబీ మీడియా మాత్రం వాటిని ఖండిస్తోంది. గులాబీ దళపతి బలంగా ఉన్నారని.. దృఢంగా ఉన్నారని.. లేనిపోని వ్యాఖ్యలు చేసి అనవసరమైన వివాదాలకు కారణం కావద్దని సూచిస్తుంది.

# ఓట్ చోరీ... సీట్ చోరీ...

కరీంనగర్, ఆగస్టు 28

వ్యవహరించిన తీరు హాట్ టాపిక్ అయ్యింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన కాంగ్రెస్ జనహిత యాత్ర చొప్పదండిలో జరిగింది. యాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చిందని పార్టీ నేతలు కూడా ఖుషీగా ఉన్నారు. అంతా సాఫీగా సాగిందని హస్తం పార్టీ రాష్ట్ర నేతలు సంబరపడుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి ఎపిసోడ్‌తో అంతా రివర్స్ అయినట్టు ఫీలవుతున్నారట. టూర్ ప్రోగ్రామ్‌లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నేతలు తాజా స్థితిగతులు ప్రతిపక్షాల పరిస్థితిని చెప్పగా.. జగిత్యాల నేతలు మాత్రం ఆత్మస్తుతి- పరనింద అన్నట్టుగా జీవన్‌రెడ్డిని పొగుడుతూ? మిగతా వాళ్ళను విమర్శిస్తూ మాట్లాడారు. వారిని సముదాయించి సమావేశాన్ని ముగించి బయటకు వెళుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి సహా జగిత్యాల కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను రౌండప్ చేసి.. తమకు అన్యాయం జరిగిందని నిలదీశారట. అక్కడితో ఆగకుండా.. మీరు ఓట్ చోరీ గురించి మాట్లాడుతున్నారు, జగిత్యాలలో అసలు సీట్ చోరీ జరిగిందనే మాటేంటని నిలదీయడంతో పీసీసీ అధ్యక్షుడు షాకైనట్టు సమాచారం.పక్కనే ఉన్న జీవన్‌రెడ్డి కూడా కార్యకర్తలను వారించాల్సిందిబోయి.. వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారట. జెండాలు మోసిన మేము అన్యాయం అవుతున్నామని అనడంతో మరింత రెచ్చిపోయారు కార్యకర్తలు.. ఈలోగా ఇతర నేతలు కలగజేసుకున్నా?అప్పటికే జరగాల్సింది జరిగిపోయింది? జీవన్‌రెడ్డి అనుచరుల సీట్ చోరీ వ్యాఖ్యలు ప్రతిపక్షానికి ఆయుధంగా మారాయి. మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని టార్గెట్ చేసిన మహేష్ గౌడ్‌కు సొంత పార్టీ నేతల వల్ల సెల్ఫ్ గోల్ చేసుకున్నట్టయిందట. అటు బండి కూడా అదే కామెంట్‌ను బేస్ చేసుకుని పీసీసీ అధ్యక్షుడి మీద అటాక్ చేశారు. దీంతో తమ యాత్ర బాగా జరిగిందన్న సంతోషం లేకుండా చేశఆరంటూ.. జీవన్‌రెడ్డి మీద రగిలిపోతున్నారట రాష్ట్ర కాంగ్రెస్ నేతలు. అయితే జీవన్‌రెడ్డికి ఇలా సొంత పార్టీని ఇరుకున పెట్టడం కొత్తేమీ కాదు.. ఓ రెండు నెలలు మౌనంగా ఉండటం.. ఉన్నట్టుండి? ఒక్కసారిగా ఏదో బాంబు పేల్చడం కామన్‌గా మారిందట పెద్దాయనకు. ఈ మధ్య వీలుచిక్కిన ప్రతీసారీ తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ.. నా ఉనికిని గుర్తించండి అన్నట్టుగా అధిష్టానానికి సంకేతాలు ఇస్తున్నారట.సూపర్ సీనియర్ నేతగా పేరున్న జీవన్‌రెడ్డే ఇప్పుడు పార్టీకి తట్టుకోలేని తలనొప్పిగా మారారని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నాయకులు. అసలే పెద్దమనిషి అప్పట్లో ఎమ్మెల్సీ కాబట్టి పార్టీ నేతలు కూడా మొదట్లో సీరియస్‌గా తీసుకుని పెద్దలు జీవన్‌రెడ్డి గారు అంటూ బుజ్జగింపుల పర్వం స్టార్ట్ చేసి ఆయనకు ఏదో ఒక ప్రామిస్ చేసి కూల్ చేసేవారు. రాను రాను అదే అలవాటుగా మారిపోవడంతో.. కాంగ్రెస్ ముఖ్యులు కూడా లైట్ తీసుకుంటున్నట్టు సమాచారం. దీంతో బహిరంగంగానే ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారన్న చర్చ జరుగుతోంది. అన్ని విషయాల్లోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కే ప్రాధాన్యత దక్కుతుండటంతో ఏం చేయాలంటూ.. దీర్ఘాలోచనలో పడ్డారట జీవన్‌రెడ్డి. అలా వచ్చిన ఆలోచనల నుంచే ఇలా రాష్ట్ర నేతలను ఇరుకున పెట్టాలనే ప్రణాళికలు అమలు చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది జగిత్యాలలో.రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులపై ఓవైపు హాట్‌హాట్‌గా చర్చ సాగుతున్న తరుణంలో ఈ ఎపిసోడ్ ఎటు దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అటు లోకల్ బాడీస్ ఎన్నికలకు సిద్ధమవుతున్న క్రమంలో? నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూడా జీవన్‌రెడ్డి కొత్త ప్రణాళికలను సిద్దం చేసుకున్నారట. అందులో భాగంగానే సమావేశంలో దృష్టిని తనవైపు మళ్లించుకునేందుకు కార్యకర్తలను ఇలా ప్రయోగించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. సమావేశానికి ఎమ్మెల్యే సంజయ్ దూరంగా ఉన్న విషయాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపేందుకు? ఇటు పార్టీలో తనకు ఫాలోయింగ్ ఉందని చెప్పేందుకు ఈ వేదికను వాడుకున్నట్టు చెప్పుకుంటున్నారు. కానీ.. జీవన్‌రెడ్డి తీరుపై రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్, పీసీసీ ఛీఫ్ గుర్రుగా ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయట.. ఆయన జగిత్యాలలో రాజేసిన మంటలు చల్లార్చేందుకు పార్టీ పెద్దలు ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తిగా మారింది.

# మూషికం చెవిలో చెబితే...అనుకున్న పని గ్యారంటీ

ముంబై, ఆగస్టు 28, (కష్టాలను తొలగించే దేవుడిగా వినాయకుడికి పేరు ఉంది. అందువల్లే ఆయనను విఘ్న అధిపతి అంటారు. వినాయకుడికి కష్టాలను తొలగించడం మాత్రమే కాదు.. వరాలు ఇవ్వడం కూడా తెలుసు. అలాంటి వరాలు ఇచ్చే గణపతుల్లో.. ఈ స్వామివారు ఫేమస్..ముంబైలో సిద్ధి వినాయకుడికి సంతాన ప్రదాతగా పేరుంది.. సిద్ధి వినాయకుడి ఆలయాన్ని 1801 సంవత్సరంలో నిర్మించారు. ఈ ఆలయానికి నాడు ద్యూబాయ్ పటేల్ ఆర్థిక సహకారం అందించారు.. లక్ష్మణ్ వితు పాటిల్ అనే కాంట్రాక్టర్ నిర్మాణంలో పాలుపంచుకున్నా. పాటిల్ కు సంతానం లేకపోవడంతో.. తనలాంటి బాధ ఇతర మహిళలు పడకూడదని ఈ గణపతి ఆలయాన్ని నిర్మించారు. స్వామివారి దర్శనానికి వచ్చే మహిళలకు సంతాన ప్రాప్తి కలిగించాలని ఆమె అప్పట్లో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆమె చేసిన పూజల వల్ల అనేక మంది సంతానం లేని మహిళలకు ఆ ప్రాప్తి కలిగింది..సంతానం లేని మహిళలు ఈ ఆలయాన్ని ఎక్కువగా దర్శించుకుంటూ ఉంటారు. ఇక్కడ కొలువై ఉన్న స్వామివారిని సవ సచ గణపతి అని పిలుస్తుంటారు. కోరిన కోరికలు తీరుస్తాడని దాని అర్థం. ఇక్కడ స్వామి వారు సిద్ధి, బుద్ధి సమేతంగా ఉంటారు. స్వామివారికి పై చేతిలో గొడ్డలి.. ఇంకొక చేతిలో తామర పువ్వు ఉంటాయి. ఇక కింది చేతుల్లో అయితే జపమాల.. లడ్డు కనిపిస్తుంటాయి. ఈ ఆలయానికి ప్రతి ఏడాది 125 కోట్ల ఆదాయం వస్తూ ఉంటుంది. బంగారం, ఇతర కార్యదైనా వస్తువులు కూడా విపరీతంగా వస్తూ ఉంటాయి. చిత్ర పరిశ్రమ చెందిన వారంతా స్వామి వారిని దర్శించుకుంటారు.. ఇక్కడ స్వామి వారు విచిత్రంగా ఉంటారు. సాధారణంగా గణపతి విగ్రహాలకు తొండం ఎడమవైపునకు తిరిగి ఉంటుంది. ఇక్కడ మాత్రం కుడివైపు ఉంటుంది. స్వామివారి విగ్రహం ఎదుట వెండితో తయారుచేసిన మూషికం ఉంటుంది. భక్తులు తమ కోరికలను ఆ మూషికం చెవిలో చెబితే తీరుతాయని నమ్మకం. గణపతి నవరాత్రి ఉత్సవాల సమయంలో ఈ ఆలయం భక్తులతో కిటికిటలాడుతూ ఉంటుంది.

==============

# ఇల్లందు లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

భద్రాద్రి కొత్తగూడెం

ఇల్లందు సింగరేణి ఏరియా కోయగూడెం ఉపరితలగనిలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచింది. దాదాపు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 45 వేల క్యూబిక్ మీటర్ల(ఓవర్ బర్డెన్) మట్టి వెలికితీత పనులకు పూర్తిగా ఆటంకం కలిగింది. గనిలో చేరిన సుమారు ఆరు వందల లక్షల గ్యాలన్ల వరద నీటిని సిబ్బంది 6 భారీ మోటార్ల సహాయంతో బయటకి తోడేస్తున్నారు.

# నిర్మల్ లో భారీ వర్షం.. పలు ప్రాంతాలు జలమయం

నిర్మల్

నిర్మల్ జిల్లాలో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జిల్లా కేంద్రంలోని విశ్వనాథ పేట కాలనీలో తెగిపోయిన రోడ్డు, రాకపోకలకు అంతరాయం కలిగింది. సోఫి నగర్ లో రాత్రి కురిసిన వర్షానికి ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. ఇళ్లలోకి చేరిన వర్షపు నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సారంగాపూర్ మండలం జామ్ గ్రామం వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. సారంగాపూర్ ? నిర్మల్ కు కారకోకలు నిలిచాయి. సోన్ మండలం మాదాపూర్ వద్దగల బ్రిడ్జి పై నుండి వర్షపు నీరు పొంగిపొర్లుతోంది. గాంధీనగర్, లెఫ్ట్ పోచంపాడ్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# ఓటరి లిస్ట్ కుస్తీలు

హైదరాబాద్, ఆగస్టు 28

కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ ఆందోళన తెలంగాణాలో తేడా కొడుతోందా? ఆ పార్టీ డిఫెన్స్‌లో పడే పరిస్థితి వస్తోందా? బీజేపీ రివర్స్ అటాక్ మొదలు పెట్టిందా? అందుకు సమాధానం చెప్పుకోవడం ఇక్కడి అధికార పార్టీ నేతలకు ఇబ్బందిగా మారిందా? అంటే ఔననే సమాధానమే వస్తోందిదేశ వ్యాప్తంగా ఓట్ చోరీ ఆందోళనతో ఓ రేంజ్‌లో జనంలోకి వెళ్ళే ప్లాన్‌లో ఉంది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బీహార్‌లో బైక్ ర్యాలీలు, ఇతర ఆందోళనలతో హోరెత్తిస్తున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. మిగతా చోట్ల ఎలా ఉన్నా? తెలంగాణలో మాత్రం ఈ విషయంలో రచ్చ అయ్యేట్టు కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. ఇక్కడ హస్తం మీదికి బాణాలు ఎక్కుపెడుతోంది కమలం.లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగి ఉంటే? అంతకు ఆరు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మీరెలా గెలిచారు? మీకు అధికారం ఎలా వచ్చింది? ఆ ఆరునెలల వ్యవధిలో స్వల్ప మార్పులే తప్ప ఓటర్స్ లిస్ట్‌లో భారీ మార్పులేవీ జరగలేదు కదా అని ప్రశ్నిస్తున్నారు కమలం నాయకులు. దొంగ ఓట్లను తొలగించి మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలకి సిద్ధమా అని కూడా సవాల్ చేస్తున్నారు. దీంతో? తెలంగాణ వరకు ఒక రకంగా కాంగ్రెస్ డిఫెన్స్‌లో పడ్డట్టే కనిపిస్తోందని అంటున్నారు. ఈ వ్యవహారంలో ఆ పార్టీ ఇతర రాష్ట్రాల్లో ఏం మాట్లాడినా? నడుస్తుందేమోగానీ? ఇక్కడ, అధికారంలో ఉన్న రాష్ట్రంలో అలా నడవకపోవచ్చన్న అభిప్రాయాలు పెరుగుతున్నాయి. ఆచితూచి మాట్లాడకుంటే ఎదురు దెబ్బలు తగులుతాయన్న సలహాలు సైతం వినిపిస్తున్నాయి. అయితే?పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఓట్ చోరీ తుట్టెను కదిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ కి పాల్పడిందని? దొంగ ఓట్లతోనే 8 ఎంపీ సీట్లు గెలిచిందని ఆరోపించారాయన. పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బీజేపీ గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సంగతి ఏంటని, రాష్ట్రంలో దొంగ ఓట్లతోనే గెలిచారా అని ప్రశ్నిస్తోంది.ఇక, కాంగ్రెస్ కూడా 8 ఎంపీ సీట్లు గెలిచింది కదా.. మరి ఆ సంగతేంటని అడుగుతున్నారు కాషాయ నేతలు. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీనే కదా.. అధికార యంత్రాంగం మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉందికదా?. మరి బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడితే మీరెందుకు మౌనంగా ఉన్నారని గట్టిగా అడుగుతున్నారు తెలంగాణ బీజేపీ నాయకులు. 64 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీ కి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 6 నెలల లోపే పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు ఉన్న ఓటర్ జాబితా తోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని చెబుతున్నారు బీజేపీ లీడర్స్. ఒక వేళ ఓటర్ జాబితా ఫేక్ అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న 64 మంది ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారన్నది బీజేపీ క్వశ్చన్. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి పోలింగ్ ఏజెంట్స్ లేరా, వాళ్ళంతా బూత్‌ల దగ్గర ఏం చేశారంటూ నిలదీస్తోంది బీజేపీ. నిజంగానే మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించినట్టు దొంగ ఓట్లు ఉంటే? వాటిని తొలగించి మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలకి వెళ్దామని కాంగ్రెస్ సిద్ధమా అని సవాల్ చేస్తున్నారు బీజేపీ నేతలు. కాంగ్రెస్ చీఫ్ తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడారని అంటోంది బీజేపీ. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య ఓటర్ లిస్ట్ కుస్తీలు మొదలైనట్టయింది.

# కరీంనగర్ లో విస్తారంగా వర్షాలు

కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురుస్తోంది. బుధవారం రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జనజీవనం స్తంభించింది. జలాశయాలకు భారీగా వరద నీరు చేరింది. మానేరు జలాశయాలకు వరదలు పోటెత్తాయి. మానేర్ ఉప్పొంగడంతో మిడ్ మానేర్ రిజర్వాయర్ కు భారీగా వరద చేరింది. 17 గేట్లు ఎత్తి 23280 క్యూసెక్కుల నీరు లోయర్ మానేర్ డ్యామ్ ఎల్ఎండికి విడుదల చేసారు. మిడ్ మానేర్ కు ఇన్ ఫ్లో 62830 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 32990 క్యూసెక్కులు. మిడ్ మానేర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 27.55 టీఎంసీలు. ప్రస్తుతం నీటి నిలువ 20.26 టీఎంసీలు. ఎల్ఎండికి వరద పోటు పెరిగింది. ఇన్ ఫ్లో 51097 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో 260 క్యూసెక్కులు. ఎల్ఎండి పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 24 టీఎంసీలు. ప్రస్తుతం నీటి నిలువ 13.65 టీఎంసీలు.

మరోవైపు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. ఇప్పటికే 40 గేట్ల 372400 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరిలోకి విడుదల చేసారు. ఆరు నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల నీటిని వదిలే అవకాశం వుంది. అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. గోదావరితీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

శంకరపట్నం మండలంలో ఆర్కండ్ల వాగు ఉధృతం గా ప్రవహిస్తోంది. దాంతో పోలీసులు రహదారిని మూసివేసారు. శంకరపట్నం – వీణవంక మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ధర్మపురి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. గోదావరి నీట శ్రాద్ధ మండపం మునిగిపోయింది.

తీరంలోని సంతోషి మాతా ఆలయంలోకి గోదావరి వరద చేరింది. తీరంలోని మరో ఆలయం గోదావరి మాతా ఆలయం దాటి గోదావరి వరద ప్రవాహం సాగుతోంది. గోదావరి తీరప్రాంత చిరు వ్యాపారులను అధికారులు తరలించారు. ప్రజలు గోదావరి లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకుండా అప్రమత్తం చేస్తున్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై భారీ సోలార్ ప్రాజెక్టు

హైదరాబాద్, ఆగస్టు 28

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. 158 కిలోమీటర్ల మేర సోలార్ పలకలు ఏర్పాటు చేసి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థలం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం హెచ్ఎండీసీఎల్ కన్సల్టెంట్‌లను నియమించనుంది.హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) ద్వారా కరెంట్ ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రణాళికలు రచిస్తోంది. ఓఆర్ఆర్‌ను సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు హెచ్ఎండీఏ రెడీ అయింది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించడానికి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ (హెచ్‌జీసీఎల్) కన్సల్టెంట్‌లను నియమించనుంది. ఈ నెల 28 టెండర్లకు చివరి తేదీగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే.. ఇది దేశంలోనే ఒక వినూత్నమైన, పర్యావరణ అనుకూల ప్రాజెక్టుగా నిలుస్తుంది.ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డుపై నానక్‌రాంగూడ నుంచి టీఎస్‌పీఏ, నార్సింగి నుంచి కొల్లూరు వరకు 19.2 కిలోమీటర్ల మేర సోలార్ రూఫ్‌టాప్‌తో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేశారు. దీనికి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 16 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా.. ప్రస్తుతం 13 మెగావాట్ల వరకు ఉత్పత్తి అవుతోంది. ఈ విద్యుత్తును ఓఆర్ఆర్‌పై ఉన్న ఎల్ఈడీ లైట్లు, ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు.తాజా ప్రణాళికల ప్రకారం.. ఓఆర్ఆర్ మొత్తం చుట్టూ సోలార్ పలకలను ఏర్పాటు చేయడం ద్వారా దాదాపు 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం రింగ్‌రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ మీడియన్లు, రెండు వైపులా ఉన్న సర్వీస్ రోడ్ల వెంట సోలార్ పలకలను ఏర్పాటు చేయనున్నారు. 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి సుమారు రూ.500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా.ఈ ప్రాజెక్టు వలన కేవలం ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాకుండా.. పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. అలాగే, రోడ్ల మధ్యలో, సర్వీస్ రోడ్ల వెంట సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం వల్ల స్థలం కూడా ఆదా అవుతుంది. హెచ్‌జీసీఎల్ ఈ ప్రాజెక్టును వేగవంతం చేసి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ (వివరాల ప్రాజెక్టు నివేదిక)ను తయారు చేయడానికి కన్సల్టెంట్‌లను నియమిస్తున్నారు.

# రేవంత్ ను ఆడేసుకుంటున్న బీఆర్ఎస్

హైదరాబాద్, ఆగస్టు 28,(

హార్ రాష్ట్రంలో త్వరలో శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలవడం ఇండియా కూటమికి అత్యంత ఆవశ్యకంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ఆ పార్టీ విజయం సాధిస్తామనే ధీమా లో ఉండేది. కానీ ఆ పార్టీ ఊహించిన ఫలితం రాకుండా పోయింది. దీంతో అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ బిజెపిని లక్ష్యంగా చేసుకొని విమర్శలను మొదలు పెట్టింది. ఓటు చోరీ అనే అస్త్రాన్ని ప్రయోగించింది. రాహుల్ గాంధీ అయితే ఏకంగా బీహార్ లో ప్రధానమంత్రిని లక్ష్యంగా చేసుకొని వినూత్నంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముందు వరుసలో ఉంటున్నారు. రాహుల్ గాంధీ అయితే ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఓట్ల చోరీకి పాల్పడ్డ వ్యక్తి అంటూ విమర్శిస్తున్నారు.బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ వెళ్లారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఓటు అధికారి ర్యాలీలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో తాము చేపట్టిన కుల గణన గురించి.. మహిళలకు ఉచితంగా కల్పిస్తున్న ఫ్రీ బస్సు గురించి.. అన్నదాతలకు చేసిన రుణాల మాఫీ గురించి రేవంత్ వివరించారు.. బీహార్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని రేవంత్ వివరించారు. రేవంత్ కు హిందీ మీద పట్టు ఎక్కువ కాబట్టి బీహార్ ప్రజలకు అర్థమయ్యే విధంగా మాట్లాడారు.. రాహుల్, ప్రియాంక తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఇది సహజంగానే తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఉత్సాహాన్ని కలిగించింది. కొంతకాలంగా రేవంత్ ను రాహుల్ దూరం పెడుతున్నారనే విమర్శలకు సరైన సమాధానం లభించినట్లయిందని కాంగ్రెస్ శ్రేణులు భావించాయి. వారి ఆనందాన్ని దూరం చేశారు జన్ సూరజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్.ప్రశాంత్ కిషోర్ బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆయన గతంలో ఎన్నికల వ్యూహకర్తగా ఉండేవాడు. ఆ తర్వాత రాజకీయ నాయకుడిగా మారిపోయారు. ఒక పార్టీని కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుత బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ బీహార్ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ తరఫున చేస్తున్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ స్పందించారు.." అసలు రేవంత్ రెడ్డి ఎవరు? ఆయనకు బీహార్ రాష్ట్రంలో ఏం పని? ఎన్నికలు జరుగుతున్న సమయంలో బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడారు.. ఇప్పుడు ఆయన బీహార్ రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఒకవేళ రేవంత్ గనుక గ్రామల్లోకి వచ్చి ఉంటే కర్రలు తీసుకొని తరిమే వాళ్ళు. బీహార్ రాష్ట్రాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కూడా అలవాటే. ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. భారత రాష్ట్ర సమితి నాయకులను ఉద్దేశించి విమర్శలు చేస్తున్న క్రమంలో బీహార్ ప్రస్తావన వచ్చింది. కెసిఆర్ పూర్వికులు బీహార్ నుంచి వచ్చిన వారిని.. బీహార్ వారి మనస్తత్వం దోపిడీ చేసే వ్యక్తుల మాదిరిగా ఉంటుందని రేవంత్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ఉటంకించారు.. ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం విపరీతంగా సర్కులేట్ చేస్తోంది..

# మళ్లీ తెరపైకి ఇచ్చంపల్లి

కరీంనగర్, ఆగస్టు 28

కాళేశ్వరం వల్ల తెలంగాణకు లాభం లేదని.. దానివల్ల విపరీతమైన ఖర్చు అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఖర్చు లేకుండానే.. తెలంగాణలో మెజారిటీ పంట పొలాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే నిజాం కాలం నాటి ప్రాజెక్టును తెరపైకి తీసుకువచ్చింది. ఇంతకీ ఆ ప్రాజెక్టు ఏమిటి? నిజాం కాలంలోనే ఫ్రెంచ్ దేశాలకు చెందిన ఇంజనీర్లు ఇచ్చంపల్లి ప్రాజెక్టును మొదలుపెట్టారు.. ఆ తర్వాత ఈ ఆగిపోయింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం గురించి చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. నిజాం కాలంలో ఇచ్చంపల్లి ప్రాంతం వద్ద నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టును పూర్తి చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను బీడు భూములకు మళ్లించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.ఫ్రెంచ్ దేశానికి చెందిన 30 మంది ఇంజనీర్లు.. వేలాది మంది కూలీలు ఇచ్చంపల్లి ప్రాజెక్టు పనుల్లో అప్పట్లో తలమునకలయ్యారు. ఒకవేళ ఆ ప్రాజెక్టు గనుక అప్పట్లో పూర్తయి ఉంటే హైదరాబాద్ నగరానికి నిత్యం తాగునీరు అందేది. అంతేకాదు లక్షల ఎకరాలకు సాగునీరు కూడా అందేది. అయితే అనుకోకుండా ఏర్పడిన అవాంతరాల వల్ల ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. అంతు చిక్కని వ్యాధి సోకి ఇంజనీర్లు, కూలీలు చనిపోయారు. ఇక ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పనులు మొదలు కాలేదు. అయితే ఇప్పటికి నాటి కట్టడాలు కనిపిస్తూనే ఉన్నాయి.. ముఖ్యంగా చత్తీస్ గఢ్ వైపు నిర్మించిన బండ్ అత్యంత బలంగా కనిపిస్తోంది.నదులను అనుసంధానం చేయాలని ఇటీవల కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇక్కడి జీవ నదులను అనుసంధానం చేయాలని భావిస్తున్నారు.. ఇందులో భాగంగానే ఇటీవల ఇంజనీర్లు సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టుతో పాటు ములుగు జిల్లా మంగపేట మండలం రాంపూరం, కన్నాయిగూడెం మండలం కంతనపల్లి వద్ద గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. అయితే నాడు ఫ్రెంచ్ ఇంజనీర్లు డిజైన్ చేసిన ఎత్తిపోతల పథకం నేటికీ అనుకూలంగానే ఉందనే భావన సాగునీటి రంగ వ్యక్తమవుతోంది. అయితే నాటి కట్టడాలను పునరుద్ధరించి.. ఇప్పటి కాలానికి అనుగుణంగా ఆధునికరించి గోదావరి జలాలను బీడు భూములకు మళ్లించాలనేది రేవంత్ ప్రభుత్వం ప్రతిపాదనగా ఉన్నట్టు తెలుస్తోంది.మరోవైపు గోదావరి నది మీద నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రాణహిత నది నీళ్లు మాత్రమే ఆధారం. ప్రాణహిత ప్రవాహం వల్ల మేడిగడ్డ ప్రాంతంలో 2,843 ఎం.ఎ ల మీరు అందుబాటులో ఉంటుంది. ప్రాణహిత తరహాలోనే ఎంత చెప్పండి ప్రాంతం ఎగువన 108 మీటర్ల దూరంలో ఇంద్రావతి నది గోదావరిలో కలుస్తుంది. పూర్తిగా అడవి ప్రాంతం నుంచి వస్తున్న ఇంద్రావతి నది ప్రవాహం వృధాగా సముద్రంలో కలుస్తోందని నిపుణులు చెబుతున్నారు. ప్రాణహితతో పాటు ఇంద్రావతి నది ప్రవాహాన్ని కూడా పూర్తిస్థాయిలో వాడుకుంటే తెలంగాణలో కరువు అనేది ఉండదని అధికారులు చెబుతున్నారు. ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మించి.. ఆ నీటిని నాగార్జునసాగర్ వైపు తరలిస్తే మరింత ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇచ్చంపల్లి వద్ద 600 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటుందని సాగునీటి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కృష్ణా నది పరివాహకంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదు.. గోదావరి పరివాహక ప్రాంతంలో మాత్రం వర్షాలు మెండుగా ఉంటున్నాయి. అందువల్లే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మించి.. తద్వారా ఆ నీటిని కృష్ణా నదికి మళ్లిస్తే నీటి కొరతను తగ్గించవచ్చనేది సాగునీటి రంగ నిపుణుల అభిప్రాయం.. ఇంద్రావతి నదికి 116 మీటర్ల దూరంలో ఉన్న భూపాలపల్లి జిల్లా పలిమెల ఆరంపల్లి వద్ద అప్పట్లో ఫ్రెంచ్ ఇంజనీర్లు గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించారు.

# వానలతో అతలాకుతలం...

హైదరాబాద్, ఆగస్టు 28,

ఆకాశానికి చిల్లుపడ్డట్టు.. వరుణ దేవుడికి పట్టరాని కోపం వచ్చినట్టు.. కుండ పోత వాన.. జోరైన జడివాన.. మిన్నూ మన్నూ ఏకం చేసే విధంగా వర్షం కురిసింది. వర్షం ధాటికి కొండ ప్రాంతాల నుంచి వరద విపరీతంగా వచ్చింది. చెట్లు కొట్టుకు వచ్చాయి. రోడ్లు నామరూపాలు లేకుండా పోయాయి. పెద్ద పెద్ద భవనాలు కుప్ప కూలిపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. గ్రామాలకు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి.జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లో ప్రస్తుతం విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. కొద్దిరోజుల క్రితమే ఈ రాష్ట్రాలలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. వర్షాలు విపరీతంగా కురవడంతో ఈ రాష్ట్రాలలో విపరీతమైన నష్టం చోటుచేసుకుంది. కనివిని ఎరుగని స్థాయిలో జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. జమ్మూ నగరంలో గడచిన 12 గంటల్లో ఏకంగా 30 సెంటీమీటర్ల కు మించిన వర్షపాతం నమోదయింది. రోడ్లపై నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. పాఠశాలలు, కళాశాలకు సెలవు ప్రకటించారు. మరోవైపు పంజాబ్ రాష్ట్రంలోనూ విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. వరదలు కూడా ముంచెత్తుతున్నాయి. వరద వల్ల రోడ్లు నామరూపాలు కోల్పోయాయి. భవనాలు చూస్తుండగానే నేలకూలిపోయాయి. పంట పొలాలు ఇసుక మేటలు వేశాయి.హిమాలయ పర్వతాలకు దగ్గరగా ఉన్న రాష్ట్రాలలో ఈ ఏడాది విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. మండు వేసవిలోనే ఈ ప్రాంతంలో వర్షాలు కురిశాయి. ఇప్పుడు కూడా అదే స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. కాకపోతే గడిచిన వాన కాలంలో ఈ స్థాయిలో వర్షాలు కురవలేదు. ఈసారి మాత్రం విపరీతమైన వర్షాలు కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఈ వర్షాల వల్ల వందల కోట్లలో నష్టం వాటిల్లు ఉంటుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. మరి కొద్ది రోజులపాటు ఈ రాష్ట్రాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. వరద నీటి వల్ల ఈ ప్రాంతంలోని నదులు ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ ప్రాంతంలో దట్టమైన మేఘాలు ఆవరించి ఉండటం వల్ల క్లౌడ్ బరస్ట్ ఏర్పడుతోందని.. గతంలో ఎన్నడు కూడా ఇలాంటి పరిస్థితి ఎదురవలేదని నిపుణులు చెబుతున్నారు. ఈ స్థాయిలో వర్షాలు కురుస్తుంటే మనుషులు బతకడం కష్టమేనని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు.దు పట్టణాలలో 30 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయింది. ఫలితంగా ఈ పట్టణాల పరిధిలో గ్రామాలన్నీ జలమయమయ్యాయి. కామారెడ్డి పట్టణ పరిధిలోని బొగ్గుగుడిశా గ్రామం నోట మునిగింది. ఈ గ్రామంలో 9 మంది వాగులో చిక్కుకుపోవడంతో.. రెస్క్యూ బృందాలు వెంటనే స్పందించాయి. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. సుమారు గంటపాటు జరిగిన ఈ ఆపరేషన్లో దాదాపు 20 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఆ తర్వాత ఆ 9 మందిని అత్యంత సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. జల ప్రవాహం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో వాగులో చిక్కుకుపోయిన తొమ్మిది మంది ఆర్తనాదాలు చేశారు.

రికార్డు స్థాయిలో వర్షం..

మేఘ విస్ఫోటనం వల్ల కామారెడ్డి, మెదక్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయింది. మెదక్లోని చుట్టుపక్కల గ్రామాలు మొత్తం జలమయమయ్యాయి. కామారెడ్డిలో రైల్వే ట్రాక్ కింది నుంచి వరద నీరు ప్రవహించడంతో.. ట్రాక్ గాలిలో వేలాడుతోంది. దీంతో నిజామాబాద్, కామారెడ్డి మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పలు రైళ్ల రాకపోకలను దక్షిణ మధ్య రైల్వే నిలిపివేసింది. వేరే మార్గం మీదుగా రైళ్లను నడుపుతోంది.. కామారెడ్డిలో కనివిని ఎరుగని స్థాయిలో వర్షాలు కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది.. పంటచేలన్నీ ఇసుక మేటలు వేశాయి. చేతికొచ్చిన పత్తి నాశనమైంది. వసుపు తోటలు నేలమట్టమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి.

# వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై వెంకన్న

### -మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఆగష్టు 28:బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ వర్షాల ( హెవీ రైన్స్ ) కారణంగా వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.గురువారం ఎస్సై పొదిలి వెంకన్న తమ సిబ్బందితో కలిసి వెల్లి వాగులు ప్రవహిస్తున్న కల్వర్టు ప్రాంతాలను పరిశీలించారు.ముందుగా కలకోట రాళ్లవాగుపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్న కల్వర్టును పరిశిలించారు,అటుగా ప్రయాణం చేసే కలకోట రాయన్నపేట ప్రయాణికుల రాకపోకలు బంద్ చేసిన్నట్లు తెలిపారు,అనంతరం చిన్నబిరవల్లి గ్రామం,పెద్దబిరవల్లి గ్రామ ఈశాన్య రోడ్డు వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు,వరదలు తగ్గుముఖం పట్టేవరకు స్థానిక గ్రామాల ప్రజల రాకపోకలు జరగకుండా పంచాయతీ ట్రాక్టర్ల అడ్డుగా ఏర్పాటు చేశారు,కావున ఆయా గ్రామాల ప్రజలు వరదలు తగ్గ ముఖం పట్టే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న తెలిపారు.

# యూరియా తెచ్చింది రైతులకు కష్టాలు





ములుగు జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28 (భారత శక్తి) : యూరియా పంపిణీలో సమస్యలు రైతులను కన్నీరు పెట్టిస్తోంది. ములుగు జిల్లా వ్యాప్తంగా రైతన్నలు అరిగోస పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరుపతి సంఘం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు.

నిరసనలు... తోపులాటలు..

యూరియా పంపిణీ చేస్తున్నారని తెలుసుకొని కర్షకులు వందల సంఖ్యలో పిఎసిఎస్ వద్దకు కర్షకులు చేరుకొని రోడ్డుపై నిరసనలు చేపట్టారు. విస్తారంగా వర్షాలు కురిసి.. తెరిపి నివ్వడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యూరియా వేసుకొనేందుకు వాతావ రణం అనుకూలంగా ఉ ండటంతో రైతులు సహకార సొసైటీలు, లైసెన్సు కలిగిన ప్రైవేటు కేంద్రాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. అక్కడ సరకు తక్కువగా ఉండటంతో తమ వరకు వస్తుందో లేదో అనే ఆందోళ నతో తోపులాటలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఒక్కొక్కరికి రెండు బస్తాలు ఇవ్వగా.. ప్రస్తుతం కొన్ని మండలాల్లో ఒక్కటే ఇస్తు న్నారు.

రైతులలో ఆందోళనలు..

రాష్ట్రానికి సరఫరా కావాల్సినంత యూరియా రాలేదని.. దీంతో ఈ సీజన్లో కొరత తప్పదనే ప్రచారం క్షేత్రస్థాయిలో బాగా జరిగింది. మరోవైపు యూరి యాను బ్లాక్ చేసి నల్లబజారులో అమ్ముతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. కొందరు ప్రైవేటు వ్యాపారులు తమకు కేటాయిం చిన స్టాకును తమకు తెలిసిన పెద్దరైతులకు ఇవ్వడం చేశారు. దీంతో యూరియా దొరకని చిన్న, సన్నకారు రైతులు రోడ్లపైకి వస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు పర్య వేక్షణలో ముందు చూపు ఉండి ఉంటే ఇబ్బందులు తప్పేవని రైతులు వాపోతున్నారు.

# రెండు బైకులు ఢీ... ముగ్గురికి గాయాలు

అన్నమ్మయ్య

ములకలచెరువు మండలం కొండకింద గేట్ గోడ్డాలవులకోట సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు డీకొని రామనాయునికోటకు చెందిన చౌడప్ప (50) దేవలచెరువు గ్రామం గొల్లోరపల్లికి చెందిన శైలజ (17) మమత (16) గాయపడ్డారు.. పూర్తి వివరాలు తెలియాల్సివుంది..

======================

# నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### -ప్రధానోపాధ్యాయులు డాక్టర్. షేక్ మీరా హుస్సేన్



మణుగూరు, ఆగస్టు 28 (భారతశక్తి): మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్య మహిళలను, అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ ప్రధాన లక్ష్యమని కూనవరం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్. షేక్ మీరా హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని కూనవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో వాలంటరీ టీచర్లకు, వివోఏలు, డ్వాక్రా సంఘాల మహిళలను శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సాధికారత కోసం అందరికీ చదవడం రాయడం నేర్పించడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) తెలిపారు. ఈ ఉల్లాస్ కార్యక్రమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యాశాఖ మరియు సెర్ప్ ఉ మ్మడి భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ముఖ్యంగా మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్య మహిళలను, అక్షరాస్యులుగా మార్చడమే "ఉల్లాస్" ప్రధాన లక్ష్యమన్నారు. చదవడం రాయడం ద్వారా మహిళల్లో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పించే ప్రయత్నం ఈ ఉల్లాస్ కార్యక్రమాల ద్వారా చేయబోతున్నామన్నారు. చదువు మధ్యలో మానివేసిన వారిని గుర్తించి, ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్, డిగ్రీ చదివే విధంగా ప్రోత్సహించి, తద్వారా స్కిల్ డెవలప్మెంట్ టెక్నికల్ కోర్సులు నేర్చుకొని ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నిరక్ష రాస్యులకు అనువైన సమయాలలో వారి గ్రామంలోనే వాలంటరీ టీచర్స్ చదువు నేర్పిస్తారన్నారు. గ్రామస్థాయిలోని వాలంటీరీ టీచర్స్ కి శిక్షణ ఇచ్చి ప్రేరణ కలిగిస్తున్నామన్నారు. మనిషికి చదువు విజ్ఞాన నేత్రమని, ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావడానికి ప్రయత్నం చేయాలన్నారు. 2047నాటికి భారతదేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏలు ధనలక్ష్మి, మల్లీశ్వరి, వాలంటరీ టీచర్స్ శ్రీలత, శ్యామల, ఇందిరా, మహిళా సంఘాల మహిళలు కాకా కౌసల్య , ఎడమ సంతోషి, చంద్రకళ, పద్మ, వసంత, పాకటరత్నమ్మ, ముత్తమ్మ, మహేశ్వరి, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ లు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 28: కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు, ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించడానికి గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా. రవీందర్ నాయక్, తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించారు. ఇట్టి పర్యటనలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలి, ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు.హౌసింగ్ బోర్డు కాలనీ , సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లిని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో కురిసినభారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 28: జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు . గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మాసాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని



పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ - వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు.జిల్లాలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 - 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి.చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు,వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు . ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. తండాలలో గర్భిణీ స్త్రీలు నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు . తాండా లలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు.మునిసిపాలిటీలు %ఢ% గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు , మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు . పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి.త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్ ఎం ఎస్ %ఢ% మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో రోజువారీగా నీటి నమూనాలు సేకరించి ల్యాబ్ పరీక్షలు చేయాలి. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో నీటి నిల్వ ట్యాంకులను క్లోరినేట్ చేసి శుద్ధి చేయాలి. మురికినీరు లేదా మట్టికణాలు కలిసిన త్రాగునీటిని శుద్ధి చేయడానికి అలమ్, క్లోరిన్ వాడకం తప్పనిసరని సూచించారు . ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని %=ఢదీ ఢ% పంచాయతీ రాజ్ %-% అధికారులను ఆదేశించారు .వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు . వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం, వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా తక్షణ తనిఖీలు నిర్వహించి కలగడం సహజం. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు . రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , సంగారెడ్డి తహసీల్దార్ జయరామ్ , మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం: జిల్లా కలెక్టర్ దివాకర



ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (భారత శక్తి) : జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి ఒక్క రైతుకు యూరియా బస్తాలను అందిస్తాం, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో కలిసి యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం 200 మంది రైతుల పేర్లను నమోదు చేసుకోగా వారికి ఈ రోజు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, గురువారం పేర్లు నమోదు చేసుకున్న వారికి సాయంకాలం వరకు బస్తాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో జిల్లాలోని రైతులందరికీ సరిపడ యూరియా బస్తాలను నిలువ చేస్తామని, దీనికి ప్రతి ఒక్కరైతు సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట సంబంధితఅధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి.




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు28:వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే నాగరాజు , మేయర్ సుధారాణి.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జి. డబ్ల్యూ. ఎం. సి) 43వ డివిజన్ మామునూరు పరిధిలోని ఎంఎటి కార్యాలయం (ఎం.టి ఆఫీస్ ) నుంచి పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ గేటు వరకు,సిసి రోడ్,కల్వర్టు నిర్మాణం సుమారు రూ. 86 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, డివైడర్ పనులకు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.తొలుత వన మహోత్సవంలో భాగంగా పీటీసీ లో నగర మేయర్ గుండు సుధారాణి, పీటీసీ ప్రిన్సిపాల్ పూజ తో కలిసి మొక్కలను నాటిన ఎమ్మెల్యే నాగరాజు.తదనతరం పీటీసీ పరిపాలన భవనం నందు సుమారు 86 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు చేపిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి, కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించిన పిటిసి ప్రిన్సిపాల్, పోలీస్ అధికారులు తదితరులు..

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ"మామునూరు పరిధిలో ప్రజలకు భద్రతతో కూడిన, ప్రామాణిక రవాణా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఈ సిసి రోడ్ డివైడర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. ట్రాఫిక్ భద్రత పెరగడం, ప్రమాదాల నివారణ జరగడం, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గం అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. ప్రజల అభివృద్ధికి, శాశ్వత సదుపాయాల ఏర్పాటు కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను," అని పేర్కొన్నారు.ఈ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు నాకు చాలా అవినాభావ సంబంధం ఉందని నేను గతంలో పోలీస్ అధికారిగా ఎస్సై నుండి సిపి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ ముందుకు వచ్చాను నాకు పోలీస్ కష్టా, నష్టాలు ఇబ్బందులు అని నాకు తెలుసు కాబట్టే మీకు కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని అలాగే పీటీసీ ప్రిన్సిపాల్ పూజ సూచన మేరకు వాటర్ ట్యాంక్, ఓపెన్ జిమ్, అంతర్గత రోడ్లు ఒక్కటి ఒక్కటిగా పూర్తి చేయించే బాధ్యత నాది అన్నారు...

"ప్రతి ఒక్కరూ తన వాతావరణాన్ని కాపాడాలనుకుంటే మొక్కలు నాటడం తప్పనిసరి. ప్రకృతిని ప్రేమించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు.పరిసరాలను పచ్చగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపాల్ పూజ, స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, తదితరులు

## జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేసిన

### మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 28: గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ లతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అధికారులు, బాన్సువాడ సబ్ కలెక్టర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో అధిక వర్షాలు వరద పరిస్థితిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, జిల్లాలో భారీ వరద నేపథ్యంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి తగుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టులు చెరువులు పూర్తిగా నిండి నీటిని కిందికి వదిలినప్పుడు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, రిలీఫ్ క్యాంపులకు పంపించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి చేరిన వరద నీరును త్వరగా బయటకు పంపించే ఏర్పాటు చేయాలని, బాధితులను రిలీఫ్ క్యాంపులకు తరలించాలని అన్నారు. తడిచిన ఇండ్లు ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున వర్షాలు తగ్గు ముఖం పట్టిన కూడా ఆయా ఇళ్లలో ప్రజలు నివాసం ఉండకుండా చూడాలన్నారు. వంగిన విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, పాడుపడ్డ భవనాల వద్దకు ప్రజలు వెళ్లకుండా చూడాలని, వ్యవసాయ, విద్యుత్తు, ఆర్%డ%బి, పంచాయతీ రాజ్, గ్రామపంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా తగు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ కు లీకేజ్ లేకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రమాదకరమైన బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద నుండి ప్రజలు ప్రయాణాలు కొనసాగించకుండా గట్టి పోలీసు వద్ద వస్తే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ, జిల్లాలో వాగులు విపరీతంగా ప్రవహిస్తున్నాయని నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టులనుండి నీరు వదిలే ముందు పరివాహన గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాబాద్ ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంత్ మాట్లాడుతూ, రిలీఫ్ కేంద్రాలకు వరద బాధితులను తరలించి వారికి ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా ఆహారం వండి వేడిగా వడ్డించాలని అన్నారు. నిజంసాగర్ కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి నీటిని వదలాలని అన్నారు. నిన్నటి రోజున వచ్చిన వరద ఆకస్మికంగా వచ్చింది కానీ ఈరోజు మాత్రం రెడ్, యెల్లో అలర్ట్ జారీ చేసిన తర్వాత వర్షం కురుస్తుంది కాబట్టి ఎలాంటి అవాంఛనియా సంఘటనలో జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. పైనుండి వరద నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ కాజ్వేల్, బ్రిడ్జిల వద్ద 100 నుండి 200 మీటర్ల దూరంలోనే ట్రాఫిక్ ని ఆపేసి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని తెలిపారు. వర్షం వల్ల భూమి చిత్తడిగా మారి ఇబ్బందిని కలుగజేస్తాయని పారిశు ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, నిజం సాగర్ నుండి అధిక మొత్తంలో నీటిని వదులుతున్నందున పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలనీ, బాన్సువాడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తూ రిలీఫ్ కేంద్రాలను నిర్వహించాలని, ప్రమాదకరమైన లో లెవెల్ కాజ్వేలు, కల్వర్టుల వద్ద ప్రజలు ప్రయాణం చేయకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, శుద్ధమైన త్రాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరయ్యేలా చూడాలని, వరద నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

## ఏరియా హాస్పిటల్ లో అరుదైన చికిత్స



మణుగూరు, ఆగస్టు 28 (భారతశక్తి): ఏజెన్సీ ప్రాంతంలోని ఏరియా హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతం చేస్తున్నారు. గురువారం పట్టణంలోని శేషగిరినగర్ కు చెందిన శ్రీనివాస్ (40) తీవ్రమైన ఛాతీ నొప్పి, బిగుతు, అధిక చెమటలు, వాంతులతో ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. డాక్టర్ మార్త సాయి మోహన్ యాదవ్, ఎండి (పిజిషియన్), నర్స్ ఉమా తో కలిసి అత్యవసరంగా టెనెక్టెప్లేస్ తో థ్రాంబోలైసిస్ చికిత్స అందించి విజయవంతం చేశారు. (అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ -ఎమ్ఐ) లక్షణాలుగా గుర్తించి అత్యవసర సమయంలో అరుదైన శస్త్ర చికిత్స చారిత్రాత్మకంగా ముందడుగు వేయడం పలువురు ప్రశంసించారు. ఛాతీ నొప్పి వంటి సమస్యలను కూడా ఏజెన్సీలోని ఏరియా హాస్పిటల్ లో వైద్య నిపుణులు ఉండడం మాకు చాలా సంతోషంగా ఉందని రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -జలమయం అయిన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు


### -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఆగష్టు 28:జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని ఆన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28 : లక్ష్మచందా మండలంలోని మునిపల్లి వరద నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నా, ప్రత్యేక ప్రణాళికతో రెండు బోట్ల సాయంతో బృందాలు అక్కడికి చేరుకొని శంకర్‌ను కాపాడాయని చెప్పారు.

అంతకుముందు అధికారులు డ్రోన్ ద్వారా ఆహార పదార్థాలు, సెల్‌ఫోన్‌ను పంపించి, అతనితో నిరంతరం సంప్రదింపులు కొనసాగించారని కలెక్టర్ వివరించారు.

ఈ ఆపరేషన్‌లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయగా, వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భారీ వరద ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28 : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి

### -సోషల్ మీడియా కు పరిమితంగా చూడాలి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఆగష్టు 28:ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు. జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని, నిరుత్సాహం చెందక, ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు. పరాజయం నుండి, నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు. సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాదాలన్నారు.చదువును మించింది లేదని, కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకంలు పిల్లలకు, కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన వరద సహాయక చర్యలు చేపట్టాలి : బి ఎల్ పి, బి ఎల్ ఎఫ్, నాయకులు సిరిగాద సిద్దరాములు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 28: యుద్ధ ప్రాతిపదికన వరద సహాయక చర్యలు చేపట్టాలి, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిర్మల్ జిల్లాల ప్రజలను తక్షణమే కాపాడాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బి ఎల్ ఎఫ్) రాష్ట్ర నాయకులు, బహుజన లెఫ్ట్ పార్టీ, (బి ఎల్ పి) రాష్ట్ర, ప్రదాన కార్యదర్శి, సిరిగాద సిద్దిరాములు, డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిర్మల్ జిల్లాలలో కొన్ని గంటల లోపే 49 సెంటీమీటర్ల నుండి 60 సెంటీమీటర్ల వరకు వర్షాలు కురవడంతో చెరువుల కట్టలు తెగి, చిన్న నీటి తరహా, భారీ నీటి తరహా ప్రాజెక్టులన్ని ప్రమాదపు హెచ్చరికలతో ప్రవహిస్తూ, నివాసిత ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి, పొలాల్లోకి నీరు చేరిందని, రోడ్లు, పల్లెలు, పట్టణాలు జలమయమై, జలదిగ్బంధంలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని జీవిస్తున్నారని, ఈ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను వరద సహాయక చర్యలు చేపట్టాలని, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బి ఎల్ పి) రాష్ట్ర నాయకులు, బహుజన కమ్యునిస్టుపార్టీ (బి ఎల్ పి) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, సిరిగాద సిద్దిరాములు, డిమాండ్ చేశారు.

## అత్యవసరమైన ప్రతి పనిని పూర్తి చేస్తున్నాం



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు28:రెండేళ్లలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి పనులు..58 డివిజన్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.57 వ డివిజన్ గోకుల నగర్ ప్రాంతంలో కమిషనర్ తో కలిసి పరిశీలించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ గురువారం 58 వ డివిజన్ పరిధిలోని స్నేహ నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు.గడిచిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అత్యవసర ప్రాంతాలకు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు,నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.ఏబీసీ లుగా పనులను గుర్తించి ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు.వర్షాలలో సైతం నగరంలో ఒకటి రెండు ప్రాంతాలలో తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రతి కార్యక్రమంలో ప్రజల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు.నిన్నటి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు.ఈ మేరకు 57 వ డివిజన్ గోకుల్ నగర్ ప్రాంతంలో నగర కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ గారితో కలసి ప్రాంతాలను పరిశీలించారు.వరద ప్రవాహానికి అడ్డుగా ఉండే ప్రాంతాలకు గుర్తించి పరిష్కార మార్గాలను చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు, నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాపర్తి నగర్ లో ఘనంగా గణపతి నవరాత్రి పూజలు



ఖమ్మం బ్యూరో,( భారత శక్తి,) ఆగస్ట్ 28: స్థానిక రాపర్తి నగర్ నందు గత 20 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవపీతంగా గణేష్ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.శరన్నవరాత్రుల్లో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శెట్టి రంగారావు, బండారుపల్లి గంగాధర్, తాళ్ళూరి సోమయ్య, చిలకా కోటయ్య, ఆకుతోట ఉపేందర్, ఏటుకూరి కోటేశ్వరరావు, నూతక్కి నాగార్జనరావు, మద్ది వెంకట్ రెడ్డి, దేవి శెట్టి వెంకటేశ్వర్లు, నాంపల్లి శంకరయ్య, కొప్పుల మాధవరావు, వెంకటనారాయణ, నాగరాజు, బివి చారి, పెడేటి రమేష్, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి మరియు నల్లమల వేణు, లక్ష్మీనారాయణ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరం విగ్రహ దాత బోయపోతుల జనార్ధన్ శ్రీలత దంంపతులు గణనాధునికి జరగబోయే పూజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుంకుమపూజ ఆదివారం అన్నదానం వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాపర్తి నగర్ పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమే ఉల్లాస్



మణుగూరు, ఆగస్టు 28 (భారతశక్తి): నిరక్షరాసులకు సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమే ఉల్లాస్ లక్ష్యమని రిసోర్స్ పర్సన్ పూనెం రామకృష్ణ అన్నారు. గురువారం సమితిసింగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో వాలంటీర్స్ తో రామకృష్ణ ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షరాస్యత, ప్రాధమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైనవన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించటానికి ఉల్లాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకోని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ప్రధాన ఉద్దేశమన్నారు. మనమంతా స్వచ్ఛందంగా పాల్గొని మన రాష్ట్ర అక్షరాస్యత స్థాయిని అగ్రస్థానంలో నిలపాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ శ్రీ కాంత్, విఓఏ స్రవంతి, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మా ఇల్లు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్ ల పంపిణీ



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 28:వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేశారు. మొత్తం 150 మంది కార్మికులకు రెయిన్ కోట్ లను అందజేశారు.. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వర్షంలో పనిచేస్తున్నారని వారి కోసమే పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సంస్థ కార్యదర్శి తోపాజి హరీష్, సభ్యులు మ్యాడంరాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జూలకంటి బుచ్చిలింగం, అమేటి కిట్టు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి, నాయకులు మహేష్ కుమార్, కిరణ్ గౌడ్, శ్రీహరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నిజాలు తెలుసుకొని మాట్లాడండి!

### -చొప్పకట్లపాలెం రైతులు నంజాల నాగేశ్వరరావు, నంజాల ఝాన్సీల ఆవేదన



ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) ఆగస్టు 28: భూ వివాదంలో నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హై కోర్టు స్టే ఉన్నప్పటికీ అసత్య ఆరోపనలు చేయడం తగదని బోనకల్లు మండలం చొప్పకపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు నంజా ల ఝాన్సీ లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావుకు సూచించారు. గురువారం చింతకాని మండల కేంద్రంలో బోనకల్లు మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు, ఝాన్సీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకాని మండలం నాగులవంచ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 287/ఆ 1,287/ ఆ2 నంబర్లలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని అవసరాల నిమిత్తం భూమిని మా గ్రామానికి చెందిన చలమల హరికిషన్ రావుకు అమ్మచూపామన్నారు. ఇది అదునుగా ప్రస్తుతం బోనకల్ మండలం సిపిఎం కార్యదర్శిగా ఉన్న కిలారి సురేష్ బయాన అగ్రిమెంట్ అని చెప్పి అగ్రిమెంట్ పేపర్లలో స్వాధీన అగ్రిమెంటు రాసుకున్నాడని, నిరక్షరాక్షులమైన మేము ఆ విషయం తెలుసుకోలేకపోయామన్నారు. విషయం తెలుసుకున్న మా కుటుంబ సభ్యులు భయానా పైసలు వడ్డీతో సహా చెల్లించి ఇస్తామని చెప్పినా కూడా జిల్లా కోర్టుకెళ్లి కరోనా సమయంలో డిక్రి తెచ్చుకున్నారనీ వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న మేము సైతం గౌరవ తెలంగాణ హైకోర్టులో అతను తెచ్చుకున్న డిక్రీల అన్నింటిపై స్టే తెచ్చుకున్నామన్నారు. భూమి తమ ఆధీనంలోనే ఉందని కావాలని కిలారి సురేష్ అనే వ్యక్తి కొంతమంది అనుచరులతో పదే పదే అక్రమంగా నా భూమి లోకి ప్రవేశించి నన్ను నా కుటుంబ సభ్యులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని వారు వాపోయారు. గతంలో కూడా పలుమార్లు దౌర్జన్యానికి పాల్పడి కర్రలతో మాపై వారి అనుచరులతో దాడి చేపించిన చరిత్ర కిలారు సురేష్ దన్నారు. విషయం తెలుసుకోకుండా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పోలీసులపై, తమపై, కాంగ్రెస్ నాయకులు పై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని మాట్లాడాలని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో నేను సిపిఎం సభ్యుడిని పార్టీ మారానని కక్షగట్టి బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇది ఎంతవరకు న్యాయమని జిల్లా సిపిఎం నాయకులను ప్రశ్నించారు. బోనకల్ మండలంలో కిలార్ సురేష్ చేస్తున్న ఆగడాలను తెలుసుకొని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా మా పొలాలను దక్కించుకోవాలని చూడడమే కాకుండా అభివృద్ధి ప్రదాత, పేదల సంక్షేమమే పరమాదిగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా మా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు పై కూడా వారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండి పాడిపంటలతో నిత్యం కళకళలాడాలని కోరుకునే భట్టి విక్రమార్కను విమర్శించే స్థాయి మీకుందా అంటూ నాగేశ్వరరావు ఝాన్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే ఎవరికి అనుకూలంగా ఉందో తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని నిజాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు నంజాల నాగేశ్వరావు కి అనుకూలంగా ఇచ్చిన స్టే ని దాచిపెట్టి కిలారు సురేష్ తనకు అనుకూలంగా ఉన్న జిల్లా కోర్టు ఆర్డర్ ని మాత్రమే చూపిస్తూ సిపిఎం జిల్లా నాయకత్వాన్ని తప్పు దారి పట్టిస్తున్నాడు. ఇకనైనా చైతన్య వంతమైన జిల్లా నాయకత్వం కిలారు సురేష్ మోసాన్ని గ్రహించాలని కోరుతున్నాం. కిలారి సురేష్ సిపిఎం మండల కార్యదర్శి పదవిని అడ్డుపెట్టుకొని గ్రామంలో కూడా పలు అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. హైకోర్టు స్టేను ఉల్లంఘించి పదేపదే అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న కిలారి సురేష్ ను కాపాడేందుకు సిపిఎం పార్టీ నాయకత్వం ప్రయత్నించడం దారునమన్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే బోనకల్ మండల సిపిఎం ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం.కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నంజాల సుధాకర్, చందన తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిల్వల పై నిర్మల్ పోలీసుల ఆకస్మిక దాడులు

### :నాలుగు ట్రాక్టర్లు,మూడు యంత్రాలు, జనరేటర్లు, పదహారు డంపుల ఇసుక స్వాధీనం

### -జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల






భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28: నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఆదేశాను సారం,నిర్మల్ రాజేష్ మీన నేతృత్వంలో ఈరోజు జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో, మామడ మరియు లక్ష్మణచందా మండల పరిధిలో పోలీసులు అక్రమ ఇసుక నిల్వల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడిలో కమల్కోట్ గ్రామ శివారు,గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఒక యంత్రం ద్వారా నీటి నుండి ఇసుకను వేరు చేసి,అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా పరిసర ప్రాంతాలకు ఎక్కువ ధరకు అమ్ముతున్న ముఠాలను అదుపులోకి తీసుకున్నారు.రెండు ట్రాక్టర్లను (లోడ్ తో కలిపి)నీటి నుండి ఇసుకను వేరు చేసే యంత్రపు ట్రాక్టర్ ఇంజన్ మరియు సుమారు 5 ట్రాక్టర్ల ఇసుక డంపును సీజ్ చేసి, ఆర్ ఐ గారితో దరఖాస్తు తీసుకొని, రావుల నరేందర్ రెడ్డి (కమల్ కోట్), సాయి రాజ్ (నిర్మల్ ),బుడిగే నాగన్న(చింతల్ చందా) ఈ ముగ్గురుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడమైనది.అలాగే లక్ష్మణ్ చందా మండలం తిర్పెల్లి వాగులో దశా గౌడ్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ లో నింపే క్రమంలో పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి వాగులోనే ఇసుకను పట్టుకోవడం జరిగింది.మరియు లక్ష్మణ్ చందా గ్రామంలో ఎల్.దాసు(మేస్త్రి), ఎల్.రాము అనే ఇద్దరు అన్నదమ్ములు కూడా ఇసుకను అక్రమంగా తరలిస్తారు.పక్కాగా సమాచారం అందుకున్న పోలీసులు వారి ఇంటి ముందు దాడి చేసి రెండు ట్రాక్టర్లు,10 డంపుల ఇసుక, నీటి నుండి ఇసుకను తీయుటకు ఉపయోగించే రెండు ట్రాక్టర్ ఇంజన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.ఈ అక్రమ ఇసుక రవాణా కేసులో ప్రాథమిక సమాచారం ప్రకారం, షేక్ సబర్ ఖాన్ అనే వ్యక్తి ఈ ఇసుకను 7.5 లక్షలకు వేలం పాడుకున్నట్టు తెలిసింది.ఈ వ్యవహారంపై ఇప్పటికే సమగ్ర విచారణ ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రతి అంశాన్ని లోతుగా పరిశీలించి, నిజానిజాలు వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది. బాధ్యులెవరు అయినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ఏ విధంగానూ సహించబోమని, ఇటువంటి చర్యలు కఠినంగా ఎదుర్కొంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణాపై సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియ జేయడం జరిగింది.ఈ ఆకస్మిక ఇసుక దాడిలో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన తో పాటు, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ చందా ఎస్ఐ జి.శ్రీనివాస్, మామడ ఎస్ఐ టి.అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు.. జలదిగ్బంధంలో సిద్దిపేట?

మెదక్ ఆగస్టు 28 : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కారణంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో విస్తృతమైన విధ్వంసం చోటు చేసుకుంది. హవేలి ఘనపూర్ మండలంలో బుధవారం రాజ్‌పేటలోని గంగమ్మ వాగులో బెస్త సత్యం, యాదగౌడ్ కొట్టుకుపోయారు. బెస్త సత్యం మృతదేహం లభ్యమైందని, గల్లంతైన యాదగౌడ్ ఆచూకీ లభించలేదని అధికారులు తెలిపారు. భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, వాగులు, వంకలు, కుంటలు పొంగిపొర్లాయి, లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు, గిరిజన గృహాలను వరద నీరు చుట్టుముట్టింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో పొలాలకు వెళ్ళిన చాలా మంది రైతులు, చేపలు పట్టడానికి వెళ్ళిన మత్స్యకారులు వరద నీటిలో చిక్కుకుపోయారు. మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలంలోని ధూప్ సింగ్ తండా ప్రాంతంలో ఇళ్లలోకి నీరు చేరడంతో సుమారు 15 ఇళ్లలోని నివాసితులు తమను తాము రక్షించుకోవడానికి ఇండ్ల పైకప్పులు ఎక్కాల్సి వచ్చింది. తండాకు వెళ్లే అన్ని రోడ్లు నీట మునిగిపోవడంతో వరద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎన్ డిఆర్ఎఫ్ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకోలేకపోయారు. దీంతో సైన్యాన్ని సమాచారం ఇచ్చారు. సుమారు 100 మంది ఆర్మీ సిబ్బంది నిన్న రాత్రి మెదక్ పట్టణానికి చేరుకుని గురువారం తెల్లవారుజామున సహాయక చర్యలు ప్రారంభించారు.సిద్దిపేట జిల్లాలో మంగళవారం తమ పొలాన్ని సందర్శించిన తర్వాత అక్బర్‌పేట మండలంలోని చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు వరదల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షిత ప్రాంతానికి తరలించడానికి అధికారులు గురువారం సహాయక చర్యలు ప్రారంభించారు. గత రెండు రోజుల్లో మెదక్, సిద్దిపేట జిల్లాలలోని చాలా ప్రాంతాల్లో 16 నుంచి 30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.

## మహిళా %-% శిశు సంక్షేమ శాఖలో సిబ్బంది ఖాళీలపై రాష్ట్ర అధికారుల నిర్లక్ష్యం




భారత శక్తి ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:తెలంగాణ రాష్ట్రంలోని మహిళా %-% శిశు సంక్షేమ శాఖ పరిధిలో జిల్లాలలో పనిచేస్తున్న బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, బాలసదనాలు, శిశుగృహాలు (అనాధ పిల్లల హాస్టళ్లు )వంటి కీలక సంస్థల్లో సిబ్బంది కొరత తీవ్ర సమస్యగా మారింది. 24 గంటలు పిల్లల కోసం పనిచేయాల్సిన ఈ వ్యవస్థలు చాలా జిల్లాల్లో సిబ్బంది లేమితో సక్రమంగా నడవకపోవడం ఆందోళన కలిగిస్తోంది.రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లాలో చాడీల పోస్టులపై స్పష్టమైన ఆదేశాలు లేకుండా గత రెండు సంవత్సరాలుగా ఖాళీ పోస్టులను నింపకపోవడం వల్ల పిల్లల సమస్యలు పరిష్కారంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని సామాజిక కార్యకర్తలు విమర్శిస్తున్నారు. సిబ్బంది లేకపోవడం వలన సరైన పర్యవేక్షణ జరగక, చాలాచోట్ల శిశు విక్రయాలు, బాలికలపై హింసా సంఘటనలు, పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు పెరుగుతున్నాయి. అవగాహన లోపం కారణంగా చిన్నారులు తప్పుదోవ పట్టి తప్పుడు అలవాట్లకు బానిసలు అవుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. సిబ్బంది కొరత కారణంగా పిల్లలకు అందవలసిన ఆర్థికంగా లబ్ధి కూడా అందడం లేదు. అనేక చోట్ల సిబ్బంది లేకపోవడం వల్ల హోమ్స్‌లో ఉన్న పిల్లలను వేరే జిల్లాలకు తరలించే పరిస్థితి ఏర్పడింది. దీంతో పిల్లలు సరైన సౌకర్యాలు, రక్షణ, పర్యవేక్షణ పొందలేక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కొరత వలన ఉన్న వారి మీద ఒత్తిడి పడటం వల్ల కొన్ని జిల్లాలో ఉన్న సిబ్బంది కూడా రాజీనామా చేసి పరిస్థితి వచ్చింది బాల రక్ష భవన్లలోనే జిల్లా బాలల అధికారులు ఖాళీలు %-% 9 జిల్లాలు, 10 జిల్లాల్లో ఖాళీలు ఉన్నాయి అంటే . ఈ జిల్లాలలో పరిస్థితి ఆ జిల్లాల్లో పిల్లల పరిరక్షణ వ్యవస్థ ఎలా నడుస్తుందో, ఏ విధంగా సేవలు అందిస్తుందో అనేది పెద్ద ప్రశ్నగా మారింది, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలలో మాత్రం జిల్లా అధికారుల ఇష్టప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేసి పోస్టులను భర్తీ చేస్తున్నట్లు సమాచారం బయటకు వచ్చింది. ఒకే శాఖలో ఒకే విధమైన నియమాలు పాటించకుండా, జిల్లాల వారీగా విభిన్న విధానాలు అనుసరించడం అన్యాయం అని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.పిల్లల సంక్షేమం అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం కాబట్టి రాష్ట్ర అధికారులు వెంటనే స్పందించి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, అన్ని జిల్లాల్లో సమానత్వంతో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పిల్లలకు తగిన రక్షణ మరియు సేవలు అందేలా చూడాలని సామాజిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సిబ్బంది కొరతతో బాధపడుతున్న ఈ సంస్థల్లో వెంటనే ఖాళీల భర్తీ జరిగితేనే అనాధ పిల్లలు, సమస్యల్లో ఉన్న బాలలు సరైన రక్షణ పొందగలరని సామాజిక కార్యకర్తలు ఆవేదనను వ్యక్తం చేశారు.

## సెల్యూట్.. నిర్మల్ పోలీస్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 28: నిర్మల్ జిల్లా ప్రజలకు ఆపద సమయంలో సేవ చేసే అవకాశం అందరికీ రాదు.. వచ్చినప్పుడు.. ఆ ఉద్యోగానికి సార్ధకత చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి గొప్ప మానవతా హృదయాన్ని చాటి చెప్పారు నిర్మల్ పోలీస్. నిర్మల్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. భారీ వర్షాల్లో వరదల్లో సైతం.. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

## వాడవాడలా వెలసి పూజలందుకుంటున్న గణనాథులు

బద్వేలు వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బద్వేలు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో గ్రామ గ్రామాన గణనాథులను బుధవారం నెలకొల్పారు. విఘ్నాలను తొలగించే గణపయ్యలను ఏర్పాటుచేసిన ఆయా మండపాలలో ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పోటాపోటీగా ఏర్పాటు చేశారు అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన సదస్సు





విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 28:కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ ( మై భారత్) ఆధ్వర్యంలో గురువారం ఏలూరులోని సర్ సి.ఆర్.ఆర్. అటానమస్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై జిల్లా సెట్వెల్ అధికారి ప్రభాకర్ అవగాహన కల్పిస్తూ ఈరోజు దేశంలో నెలకొన్న పరిస్థితులు యువత అనుసరించాల్సిన విధానాలను వివరించారు. సిఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు గారు మాట్లాడుతూ కెరీర్ గురించి చెప్పాలి అంటే యువత దుర్వేసనాలకు బానిసలు కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ అధికారి సుంకర రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల అందరికీ అవగాహన ఉండాలని ముఖ్యంగా యువత క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. దేశంలోని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు స్టార్టప్ కంపెనీలు ద్వారా అభివృద్ధి చెందాలనె లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అవగాహన కల్పిస్తుందన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి జితేంద్ర మాట్లాడుతూ మై భారత్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు యువత భవిష్యత్తు కు ఎంతో గానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రధానంగా విద్యతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాల ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు జిల్లా ఉపాధి కల్పన అధికారి వి వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు తాము చదివే ఉద్యోగ సంబంధించిన వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి అని చెప్పారు.

# పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు28:తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఆదేశానుసారం గురువారం హన్మకొండ టీజీవో భవన్ లో టీజీఇ జేఏసీ సమావేశంలో సెప్టెంబర్ ఒకటో తేదీన నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ పునరుద్ధరణ గోడ పత్రిక ను ఆవిష్కరించారు. హన్మకొండ జిల్లా జేఏసీ చైర్మన్, సభాధ్యక్షులు ఆకుల రాజేందర్ , జేఏసీ చైర్మన్ టీ.జీ.ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్ రావు , జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా కోశాధికారి రాజేష్ కుమార్, ఇతర శాఖల నుండి విచ్చేసిన సంఘ బాధ్యులు, రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘ సభ్యులు, ట్రెస్సా నుండి విచ్చేసిన రాజ్ కుమార్ , రియాజ్ సమక్షంలో రాష్ట్ర జేఏసీ నిరసన కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రణాళికను ప్రకటించినారు. ఈ నిరసన కార్యక్రమంలో సెప్టెంబర్ ఒకటవ తేదీన పాత పెన్షన్ సదస్సు ఏర్పాటు చేయుట కొరకై ప్రతి జిల్లాలో ఉదయం నిరసన కార్యక్రమాలు చేపట్టి తర్వాత హైదరాబాద్ లో సదస్సు లో పాల్గొనాలి సెప్టెంబర్ 8వ తేదీన ఉద్యోగులను ఉత్తేజపరచడానికి బస్సు యాత్ర రాష్ట్ర జేఏసీ పక్షాన విచ్చేసి జిల్లాలోని పలు ఉద్యోగులకు ఉద్యోగుల సమస్యల గురించి వివరించి ఉద్యోగుల సమస్యలను నెరవేర్చుకునే దిశగా నిరసన కార్యక్రమాలను చేపట్టుటకు ప్రిపరేటరీ మీటింగ్ పెట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్ల, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, నాలుగవ తరగతి ఉద్యోగులు, జిల్లా బాధ్యులు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, వివిధ డిపార్ట్మెంట్ ఫోరం సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి డా. ధనసరి అనసూయ (సీతక్క)




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 28: కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ (సీతక్క) పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వము, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని,వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామని సీఎం, వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని, ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టుగా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.



# నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది వారి చేతుల్లో లేదు: షమీ

ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. ఆ తర్వాత లిస్ట్‌లో వినిపిస్తోన్న పేరు మహ్మద్ షమీ. రెండేళ్ల కిందట చివరిసారిగా టెస్టు మ్యాచ్ ఆడిన షమీ.. అప్పటినుంచి జట్టులో స్థానం దక్కించుకోలేదు. ఈ ఏడాది న్యూజిలాండ్‌తో వన్డే, ఇంగ్లాండ్‌పై టీ20 మ్యాచ్ ఆడిన షమీ.. గాయాలతో కుస్తీ పడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీలో ఆడటమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నాడు. ఈక్రమంలో తన రిటైర్‌మెంట్‌పై వస్తోన్న కథనాలను కొట్టిపడేశాడు. ఎవరి చేతుల్లోనూ వీడ్కోలు నిర్ణయం లేదని.. ఆటపై విసుగు వచ్చేవరకూ కొనసాగుతానని స్పష్టం చేశాడు.

"ఎవరికైనా సమస్య ఉంటే.. నేను రిటైర్‌మెంట్ తీసుకుంటే వారి జీవితాలు బాగుంటాయని నాతోనే చెప్పండి. అప్పుడు ఆలోచిద్దాం. నేను ఆటకు వీడ్కోలు పలకాలని కోరుకొనేంతగా ఎవరికైనా సమస్యగా మారానా చెప్పండి. నేను ఎప్పుడైతే ఆటపై విసుగు చెందుతానో.. అప్పుడు వదిలేస్తా. అంతేకానీ, మీరు (విమర్శకులు) నిర్ణయం తీసుకోవద్దు. నేను ఇప్పటికీ కష్టపడుతున్నా. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌కు ఎంపిక చేయకపోతే.. దేశవాళీలో ఆడతా. ఎక్కడైనా ఆడేందుకు సిద్ధంగానే ఉంటా. మీకు బోర్ కొట్టినప్పుడల్లా ఇలాంటి వాటి గురించి ఆలోచించండి. నాకు అంత సమయం లేదు" అని వ్యాఖ్యానించాడు.

ఇప్పుడు చాలా బాగున్నా..

"గత రెండు నెలల్లో నా ఫిట్‌నెస్ చాలా మెరుగుపర్చుకున్నా. నా నైపుణ్యాలకూ పదునుపెట్టా. బరువును అదుపులోకి తెచ్చుకున్నా. సుదీర్ఘంగా స్పెల్స్ వేయడం పైనే దృష్టిపెడుతున్నా. ఒక్కసారి రిథమ్‌ను అందుకొంటే చాలు. ఇందుకోసం బ్యాటింగ్, ఫీల్డింగ్ విషయంలోనూ కఠినంగా ప్రాక్టీస్ చేశా. ఇప్పుడైతే ప్రతిదాంట్లో కంఫర్ట్‌గా ఉన్నా. నాకు ఇప్పటికీ వన్డే వరల్డ్ కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలనేది కల. ఆ జట్టులో సభ్యుడిగా ఉండాలని ఉంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరాం. వరుసగా విజయాలు సాధించి అక్కడికి వెళ్లాం. అయితే, అక్కడ కాస్త ఆందోళన పడ్డాం. అభిమానులు ఇచ్చిన ప్రోత్సాహంతో ఫైనల్‌లోకి అడుగుపెట్టాం. కానీ, ఆ రోజు మాకు కాస్త అదృష్టం కలిసి వచ్చిఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేది. ఛాంపియన్‌గా నిలిచేవాళ్లం" అని షమీ గుర్తు చేసుకున్నాడు.

# ఆ మ్యాచులు రద్దైనా.. డబ్ల్యూసీఎల్ 2025 అరుదైన ఘనత




మాజీ క్రికెటర్లంతా కలిసి ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ () లీగ్‌లో ఆడారు. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ విజేతగా నిలిచారు. యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత్ ఛాంపియన్స్ సెమీస్‌కు వెళ్లింది. అక్కడ పాకిస్థాన్ ఛాంపియన్స్ ఎదురుకావడంతో వైదొలిగింది. ఈక్రమంలో డబ్ల్యూసీఎల్ ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రపంచంలోనే రెండో అత్యధిక వ్యూవర్‌షిప్ సొంతం చేసుకున్న లీగ్‌గా డబ్ల్యూసీఎల్ 2025 నిలిచినట్లు వార్తలు వస్తున్నాయి.

20 శాతం పెరిగి..

గత సీజన్‌తో పోలిస్తే ఇటీవల ముగిసిన పోటీలకు భారీగా వ్యూవర్‌షిప్ దక్కించుకోవడం గమనార్హం. దాదాపు 20 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 409 మిలియన్ల వ్యూవర్స్ డబ్ల్యూసీఎల్ మ్యాచ్‌లను చూశారు. భారత్ - పాక్ మ్యాచ్‌లు జరిగిఉంటే ఆ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండే అవకాశం ఉండేదని క్రికెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా - పాకిస్థాన్ ఫైనల్‌ను రికార్డుస్థాయిలో చూశారని.. పలు ద్వైపాక్షిక సిరీసుల కంటే అత్యధికంగా టీఆర్పీ రేటింగ్ తెచ్చుకున్నట్లు సమాచారం. జులై మొత్తం డబ్ల్యూసీఎల్ ట్రెడింగ్‌లో నిలిచిందని.. దానికి కారణం మాత్రం భారత్ - పాకిస్థాన్ మ్యాచ్ గురించి చర్చ జరగడమే.

భవిష్యత్తులో జట్లు పెరిగే అవకాశం

ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ తొలిసారి 2024లో మొదలైంది. గత రెండు సీజన్లలోనూ ఆరేసి జట్లే ఆడాయి. భారత్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, విండీస్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్ తలపడ్డాయి. ఇప్పుడు విజయవంతం కావడంతో రాబోయే ఎడిషన్‌లో జట్ల సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు. కొత్తగా మరో రెండు టీమ్‌లను జోడించాలనే ఆలోచనలో ప్రమోటర్లు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. న్యూజిలాండ్, శ్రీలంక ఆ స్థానాలకు వచ్చే అవకాశం లేకపోలేదు. ఇరుజట్లకూ అద్భుతమైన మాజీ క్రికెటర్లు ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మ్యాచులన్నీ ఇంగ్లాండ్‌లోని మైదానాల్లోనే జరుగుతున్నాయి. ప్రజాదరణ ఇలాగే కొనసాగితే మిగతా దేశాల్లోని వేదికల్లోనూ మ్యాచులు చూసే అవకాశం అభిమానులకు వస్తుంది.

# వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ బ్యాటర్ల కన్నా ఫాస్ట్ బౌలర్లకే కీలకం: వీరేంద్ర సెహ్వాగ్

ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ టూర్‌ను టీమ్‌ఇండియా (2-2తో సమం చేసుకుంది. అయిదు టెస్ట్‌ల సిరీస్‌లో జస్‌ప్రీత్ బుమ్రా (.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా కేవలం మూడు మ్యాచుల్లోనే ఆడాడు. అలాగే కీలకమైన అయిదో టెస్ట్ మ్యాచ్‌లోనూ బుమ్రా భాగం కాలేకపోయాడు. అతడి గైర్హాజరీలో మహ్మద్ సిరాజ్ ( బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపించాడు. ముఖ్యంగా ఆఖరి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించి, సిరీస్‌ను సమం చేయడంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. అయితే బుమ్రా కేవలం మూడు మ్యాచ్‌లకే పరిమితం కావడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పలువురు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండగా, ఇంకొందరు బుమ్రాకు మద్దతుగా నిలుస్తున్నారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సైతం ఫాస్ట్ బౌలర్లకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కీలకమని తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

'నా ఉద్దేశం ప్రకారం.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ బ్యాటర్ల కన్నా బౌలర్లకే.. అందులోనూ ఫాస్ట్ బౌలర్లకే కీలకం. నిజానికి బ్యాటర్లకు వర్క్‌లోడ్ అనేది అసలు సమస్యే కాదు. ఫాస్ట్ బౌలర్లు తమ వర్క్‌లోడ్ మీద తగినంత శ్రద్ధ తీసుకోవాలి. అప్పుడు వారు సుదీర్ఘ కాలం పాటు టీమ్‌ఇండియాకు ఆడగలరు. ఫాస్ట్ బౌలర్లు ఫిట్‌గా ఉండటం చాలా కీలకం.

# ప్రతి ఇంటికి ఫ్యామిలీ కార్డు... ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు

**అమరావతి, ఆగష్టు 28 (భారత శక్తి) :** ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాల పంపిణీని మరింత పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఆధార్ కార్డు తరహాలో ఒక ప్రత్యేక 'ఫ్యామిలీ కార్డు'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఈరోజు 'ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్' వ్యవస్థపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఒకే కార్డు విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కొత్త ఫ్యామిలీ కార్డులో ఆ కుటుంబం పొందుతున్న ప్రభుత్వ పథకాలతో పాటు అన్ని రకాల వివరాలను నమోదు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని అప్‌డేట్ చేస్తూ, పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబ అవసరాలను నేరుగా తెలుసుకోవాలని, ప్రభుత్వ సహాయం అవసరమైన వారికి తక్షణమే లబ్ధి చేకూరేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కొన్ని ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అలాంటి వాటిని నివారించేందుకు, అందరికీ ప్రయోజనం కలిగేలా పథకాలను రూపొందించే అంశాన్ని పరిశీలిద్దాం" అని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే ఒక నూతన జనాభా విధానాన్ని (పాపులేషన్ పాలసీ) కూడా తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నుంచే క్వింటాకు రూ.1,200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై ఈ సందర్భంగా చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాల అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా... మహారాష్ట్రలో ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1,200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకు కమ్యూనిటీ హాళ్లలో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు**

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 23 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు, ద్రవ్యోల్బణం పెరగకుండా ఉండేందుకు ఈ చర్యలు ఉపకరిస్తాయి" అని సీఎం అన్నారు.




## జేఎన్‌టీయూ హైదరాబాద్ అన్ని పరీక్షలు వాయిదా

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జేఎన్‌టీయూ హైదరాబాద్ ఈ నెల 29, 30 తేదీల్లో జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. వాయిదా పడిన పరీక్షల నిర్వహణకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని బిక్కనూరు వద్ద ఎడ్లకట్ట వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు రహదారిపైకి చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఫలితంగా కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే నాగపూర్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది.

## భారీ వర్షాలు, వరదలు.. ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి):** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

**భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయం నుంచి వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది.

## హిమాచల్‌లో జల ప్రళయం.. 50 కి.మీ. ట్రాఫిక్ జామ్

- **హిమాచల్‌లో కుండపోత వర్షా లు, కొండచరియల బీభత్సం**
- **చండీగఢ్-కులు హైవేపై 50 కిలోమీటర్ల భారీ ట్రాఫిక్ జామ్**
- **మార్గమధ్యంలో చిక్కుకున్న వందలాది పండ్లు, కూరగాయల ట్రక్కులు**
- **లారీల్లోనే కుళ్లిపోతున్న కోట్ల రూపాయల విలువైన యాపిల్స్**

**హిమాచల్ ప్రదేశ్, ఆగష్టు 28 (భారత శక్తి) :** హిమాచల్ ప్రదేశ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టించడంతో జనజీవనం స్తంభించింది. భారీగా కొండచరియలు విరిగిపడటంతో చండీగఢ్‌కులు జాతీయ రహదారిపై సుమారు 50 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీని ఫలితంగా ఢిల్లీకి వెళ్లాల్సిన కోట్ల రూపాయల విలువైన పండ్లు, కూరగాయలతో ఉన్న వందలాది ట్రక్కులు మార్గమధ్యంలోనే చిక్కుకుపోయాయి. లారీల్లోని యాపిల్స్, టమోటాలు వంటి సరుకులు కుళ్లిపోతున్నాయని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ట్రక్కులో సుమారు రూ.4 లక్షల నుంచి రూ.4.5 లక్షల విలువైన సరుకు ఉందని, మొత్తం మీద రూ.50 కోట్లకు పైగా విలువైన యాపిల్స్ రవాణాలో నిలిచిపోయాయని అంచనా. తన యాపిల్ లోడుతో సాహిబాబాద్ పండ్ల మార్కెట్‌కు వెళ్లాల్సి ఉండగా ఐదు రోజులుగా కులులోనే చిక్కుకుపోయానని గఫార్ అనే ట్రక్ డ్రైవర్ తెలిపారు. ఆజాద్‌పూర్, సాహిబాబాద్ మార్కెట్లకు వెళ్లే వేలాది ట్రక్కులు ఇలాగే చిక్కుకున్నాయని ఆయన వివరించారు. మండీ కులు మధ్య దాదాపు అర డజను ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బియాస్ నది ఉధృతంగా ప్రవహించడం వల్ల హైవే చాలా చోట్ల దెబ్బతిన్నదని, మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ఇంజనీర్ అశోక్ చౌహాన్ తెలిపారు. ప్రస్తుతానికి చిన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తుండగా భారీ వాహనాలు మాత్రం రోజుల తరబడి నిలిచిపోయాయి. ఈ విపత్తు వల్ల మనాలికి ఒకవైపు నుంచి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని మనాలి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ రామన్ శర్మ పేర్కొన్నారు. కులులోని రామ్‌శిలా సమీపంలో ఇళ్లు దెబ్బతిన్నాయని, అధికారులు వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతం నాశనమయ్యే ప్రమాదం ఉందని జై భల్ అనే స్థానికుడు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం నుంచి ఇప్పటివరకు నాలుగు దుకాణాలు, రెండు రెస్టారెంట్లు, ఒక ఇల్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం నుంచి భారీ వర్షాలు కురుస్తుండగా మండీ, కులు జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.



## హెలికాప్టర్ పంపలేదు.. ప్రాణాలు పోయాయి: హరీశ్ రావు ఆగ్రహం

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** రాష్ట్రంలో వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా" సీఎం తీరు ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే, సీఎం మాత్రం మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ నిర్వహణపై సమీక్షలు చేయడం దారుణమని అన్నారు. మెదక్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ బృందంతో కలిసి పర్యటించిన హరీశ్ రావు, రాజాపేట గ్రామంలో వరద నీటిలో కొట్టుకుపోయి మరణించిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు అమాయకులు చనిపోయారని ఆరోపించారు. "రాజాపేటలో వరద ఉధృతికి ఇద్దరు వ్యక్తులు కరెంట్ స్తంభం ఎక్కి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించారు. దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం ఎదురుచూశారు. ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించలేదు. చివరకు ఆ స్తంభం కూడా కొట్టుకుపోవడంతో వారు ప్రాణాలు విడిచారు" అని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరాలకు వాడాల్సిన హెలికాప్టర్‌ను పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆయన అన్నారు. ఒక మంత్రి హెలికాప్టర్లను అత్యవసరాలకు మాత్రమే వాడాలని చెబుతారని, కానీ అధికార పార్టీ నేతలు మాత్రం పెళ్లిళ్లకు, బీహార్ రాజకీయాలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కనీసం తాగడానికి నీరు లేక వర్షపు నీటినే తాగుతున్నారని, ధూప్ సింగ్ తాండా లాంటి అనేక గ్రామాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని కోరారు.

## సిరిసిల్లలో వరద బీభత్సం..
# హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ

**సిరిసిల్ల, ఆగష్టు 28 (భారత శక్తి) :** తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరద నీటిలో చిక్కుకున్న ఐదుగురిని సైనిక హెలికాప్టర్లు గురువారం రక్షించాయి. గంభీరావుపేట మండలంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద బుధవారం నుంచి వరద ఉధృతిలో చిక్కుకున్న వీరిని రక్షించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పశువులను మేపేందుకు వెళ్లిన ఈ ఐదుగురు గ్రామస్థులు, అకస్మాత్తుగా పెరిగిన వరద ప్రవాహానికి చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి, బాధితులను కాపాడేందుకు తక్షణమే హెలికాప్టర్లను పంపాలని విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్ అభ్యర్థనపై రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి, సహాయక చర్యల కోసం రెండు హెలికాప్టర్లను పంపాలని రక్షణ శాఖ అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్లు ఘటనా స్థలానికి చేరుకోవడానికి ముందు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గీతే ఆధ్వర్యంలో అధికారులు డ్రోన్ల సహాయంతో బాధితులకు ఆహార పొట్లాలు, నిత్యావసరాలను అందించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బుధవారం బాధితులతో ఫోన్‌లో మాట్లాడి, వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పారు. సహాయక చర్యల సమన్వయంపై ఐఏఎఫ్ ఎయిర్ కమోడోర్ వి.ఎస్. సైనీ, గ్రూప్ కెప్టెన్ చటోపాధ్యాయలతో బండి సంజయ్ సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా హెలికాప్టర్ల రాక ఆలస్యమైందని, నాందేడ్, బీదర్ వంటి ప్రత్యామ్నాయ కేంద్రాల నుంచి వాటిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నామని వారు వివరించారు. సహాయక చర్యలు పూర్తయినప్పటికీ, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆ రెండు హెలికాప్టర్లు సిరిసిల్లలోనే ఉంటాయని మంత్రి తెలిపారు. తక్షణమే స్పందించి సహాయం అందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అమీర్‌పేటలో
# భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మెట్రో పిల్లర్ 1444 వద్ద గల బాలాజీ నెయ్యి దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీనితో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో నిండిపోయింది. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మూడు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో దుకాణంలో ఎంతమంది ఉన్నారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. మంటలు తీవ్రంగా ఎగసిపడటంతో పక్కనే ఉన్న ఎంబ్రాయిడరీ షాపుకు కూడా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఆ దుకాణంలోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదానికి గల కారణాలు, నష్టం ఎంత వాటిల్లిందనే వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ఎన్నికల వేళ బీహార్ లోకి చొరబడిన ఉగ్రవాదులు... హైఅలర్ట్

**బీహార్, ఆగష్టు 28 (భారత శక్తి) :** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీహార్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ (జెఇఎం) ఉగ్రవాద సంస్థకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ సమాచారంతో అప్రమత్తమైన బీహార్ పోలీసు యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రస్తుతం రాష్ట్రంలో పర్యటిస్తుండటంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రావల్పిండికి చెందిన హస్నైన్ అలీ, ఉమర్‌కోట్‌కు చెందిన ఆదిల్ హుస్సేన్, బహవల్‌పూర్‌కు చెందిన మహ్మద్ ఉస్మాన్ అనే ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు నేపాల్ సరిహద్దు ద్వారా బీహార్‌లోకి చొరబడ్డారు.



గత వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు నిర్ధారించాయి. దీంతో అధికారులు వెంటనే వారి ఫోటోలు, ఇతర వివరాలను అన్ని జిల్లాల పోలీసులకు పంపించారు. ముఖ్యంగా నేపాల్‌తో 729 కిలోమీటర్ల సరిహద్దు పంచుకుంటున్న జిల్లాలు, సీమాంచల్ ప్రాంతంలో భద్రతను గణనీయంగా పెంచారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, జనసమ్మర్ధ ప్రదేశాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పెట్రోలింగ్‌ను తీవ్రతరం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే తక్షణమే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. మరికొన్ని నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ పరిణామం ఆందోళన కలిగిస్తోంది. గత మే నెలలో కూడా రాష్ట్రంలో 18 మంది అనుమానితులను గుర్తించగా, వారిలో ఒకరు ఖలిస్థానీ సానుభూతిపరుడిగా తేలడం గమనార్హం.

# పేదోడి కడుపు కొడుతున్న దౌర్భాగ్యం..!

- తెలంగాణలో రేషన్ కార్డుల కుంభకోణం..
- వెలుగులోకి అవినీతి, అక్రమాలు .
- అనర్హులకు విచ్చల విడిగా పంపిణీ..
- పెద్ద ఎత్తున చక్రం తిప్పుతున్న మధ్యవర్తులు..
- మీ ప్రాంతం ఏదైనా.. మీరు ఈ స్థితిలో ఉన్నా..
- డబ్బులు విసిరెయ్యండి.. రేషన్ కార్డులు పట్టుకెళ్లండి..
- నకిలీ ఆధార్, నకిలీ ఓటర్ కార్డుల సృష్టి..
- వీటి సహాయంతో సులువుగా కార్డుల జారీ..
- అర్హులను నిలువునా ముంచుతున్న అవినీతి బకాసురులు..
- రేషన్ కార్డుల మాఫియాపై సమర శంఖం పూరిస్తోంది "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"..

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డుల వ్యవస్థలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అర్హులైన పేదలకు కార్డులు రాకపోగా, అర్హత లేని ధనికులు, నకిలీ వ్యక్తులు రేషన్ కార్డులు పొందుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.







**అసలు కుంభకోణం ఎలా జరుగుతోంది?**

రేషన్ కార్డు పొందడానికి మధ్యవర్తులు పెద్ద ఎత్తున లంచాలు వసూలు చేస్తున్నారు. నకిలీ ఆధార్, నకిలీ ఓటర్ కార్డుల ఆధారంగా తప్పుడు రేషన్ కార్డులు తయారు చేస్తున్నారు.

నిజమైన బీడీలు, రోజువారీ కూలీలు, దినసరి వేతన కార్మికులు రేషన్ కార్డు కోసం నెలల తరబడి తిరిగినా వారికి అవకాశం ఇవ్వడం లేదు.

ఒకే కుటుంబానికి రెండు మూడు కార్డులు ఉండగా, పక్కింటివారికి మాత్రం ఒక్కటి కూడా లేకపోవడం సాధారణంగా మారిపోయింది..


ప్రభుత్వ పెద్దలకు లాభం..పేదలకు తీవ్ర నష్టం :

ఈ నకిలీ కార్డుల ద్వారా కోట్ల రూపాయల విలువైన బియ్యం, కిరాణా సరుకులు అక్రమంగా మార్కెట్ లోకి వెళ్ళిపోతున్నాయి. అక్రమ వ్యాపారులకు, వారి వెనుక ఉన్న రాజకీయ గద్దలకు కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్నాయి..

పేదల కోసం కేటాయించిన ఆహార ధాన్యం మధ్యలోనే మాయమైపోతుండటంతో నిజమైన బడుగు బలహీన వర్గాలకు సరుకులు అందడం లేదు.

**ప్రజల ఆగ్రహం, అసహనం :**

రాష్ట్రవ్యాప్తంగా ఈ కుంభకోణంపై ప్రజలు



తీవ్రంగా స్పందిస్తున్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, నకిలీ కార్డులను వెంటనే రద్దు చేయాలని, అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

*** విమర్శకులు సైతం తీవ్రంగా స్పందిస్తున్నారు :**

ఇది కేవలం రేషన్ వ్యవస్థలోని అవినీతి మాత్రమే కాదు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, రాజకీయ జోక్యం కూడా ప్రధాన కారణమని నిపుణులు అంటున్నారు. సమగ్రంగా సర్వే చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకపోతే పేదల ఆకలి సమస్య మరింత తీవ్రమవుతుందని హెచ్చరిస్తున్నారు.

కాగా ప్రతి పథకానికీ రేషన్ కార్డు ఉండాలన్నది తప్పనిసరి కావడంతో.. నిజంగా అర్హులైన వారికి తీరని అన్యాయం జరుగుతోంది.. అర్హులను కాదని అనర్హులకు, ప్రభుత్వ పెద్దలకు, పలుకుబడి ఉన్నవాళ్లకు, అధికారుల అనుయాయులకు లబ్ధి చేకూర్చే అక్రమ ప్రక్రియ నిరాటంకంగా సాగుతోంది.. డైనమిక్ అనే పదానికి నిజమైన అర్థాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ" ఆశిస్తోంది..

## ప్రజలు అవస్థలు పడుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షలా? : కేటీఆర్




**సిరిసిల్ల, ఆగష్టు 28 (భారత శక్తి) :** వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేటీఆర్ పర్యటించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ''వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ క్రీడల గురించి సీఎం సమీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం పని చేయకపోయినా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలి. రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున పరిహారం చెల్లించాలి''అని డిమాండ్ చేశారు.

## వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎంపీ రఘునందన్

**మెదక్, ఆగష్టు 28 (భారత శక్తి) :** వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.మెదక్‌లోని జీకేఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ''పోచారంలో నిన్న ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది.. మరొకరి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మెదక్‌జిల్లాలో పునరుద్ధరణ పనుల కోసం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ రూ. కోటి వరద సాయం ప్రకటించారు. మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగింది. ఆ ఒక్క సబ్ స్టేషన్ పునరుద్ధరించాలంటేనే రూ.3 కోట్లు ఖర్చవుతాయి. రహదారులు కొట్టుకుపోయాయి, అనేక మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లోతట్టు ప్రాంతాలన్నీ ఇంకా



జలదిగ్బంధంలోనే ఉన్నాయి. విపత్తు సాయం పెంచాలని, మృతుల కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ పంపడంలో ఆలస్యం కావడం వల్లే ఆ ఇద్దరు చనిపోయారని గ్రామస్థులు బాధపడుతున్నారు.రామాయంపేట సిద్దిపేట మధ్య జాతీయ రహదారిలో నందిగామ వద్ద పాత బ్రిడ్జినే జాతీయ రహదారికి అనుసంధానించడం వల్ల అది దెబ్బతిని రాకపోకలకు ఆటంకమేర్పడింది. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలి'' అని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.




## పేలుళ్ల అనుమతులకు స్పష్టమైన విధివిధానాలు ఉండాలి: హైకోర్టు సీజే

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** జూబ్లీహిల్స్‌లోని న్యాయవిహార్ సమీపంలో పేలుళ్లకు ఎవరు అనుమతి ఇచ్చారని తెలంగాణ హైకోర్టు సీజే జస్టిస్ ఏకే సింగ్ ప్రశ్నించారు. ఈ మేరకు దాఖలైన పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసుల అనుమతితో పేలుళ్లు నిర్వహించారని గనులశాఖ తరపు న్యాయవాది తెలపగా.. బ్లాస్టింగ్ తీవ్రత, రాళ్లు ఎంతదూరం పడతాయనే అంశాలపై పోలీసులకు అవగాహన ఉంటుందా అని సీజే ప్రశ్నించారు. సిటీ పోలీస్ యాక్ట్ కింద అనుమతి ఇచ్చినట్లు చెబుతున్నారని.. నగరంలో భారీగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పేలుళ్ల అనుమతులకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలు ఉండాలని జస్టిస్ ఏకే సింగ్ అభిప్రాయపడ్డారు. ఇళ్ల నిర్మాణంలో భాగంగా భారీ పేలుళ్లు నిర్వహిస్తున్నారని సీజే ధర్మాసనానికి ఓ న్యాయమూర్తి లేఖ రాశారు. భారీ పేలుళ్లతో రాత్రివేళ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యాయమూర్తి లేఖలో పేర్కొన్నారు. గుట్టలను యథేచ్ఛగా తొలగించడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్నారు. ఆ లేఖను ధర్మాసనం గతేడాది సెప్టెంబర్‌లో సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టింది. తాజాగా మరోసారి విచారణ సందర్భంగా అనుమతితోనే పేలుళ్లు నిర్వహించారని.. ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటలలోపు బ్లాస్టింగ్‌కు అనుమతి ఉందని ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ కోర్టుకు తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు ఆయన సమయం కోరారు. అనంతరం తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 16కి వాయిదా వేసింది.

## తెలంగాణలో వరదలు.. సహాయం కోసం డయల్ 100కు కాల్ చేయండి

**: డీజీపీ జితేందర్**

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** ఉత్తర తెలంగాణను భారీ వర్షాలు ముంచెత్తాయి. భారీ వర్షాల వల్ల 10 మంది వరకు చనిపోయి ఉండొచ్చని అనుకుంటున్నామని, మరణాలపై ఇంకా స్పష్టత రాలేదని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న దాదాపు 2వేల మందిని రక్షించినట్టు చెప్పారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా బాధితులను రక్షించినట్టు



డీజీపీ వివరించారు. సహాయక చర్యల కోసం డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఒకవైపు గణేష్ ఉత్సవాలు ఉన్నప్పటికీ.. వరదలపై పోలీసు శాఖ పోరాటం చేస్తోందని తెలిపారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం తరలించేందుకు డీజీపీ కార్యాలయంలో కూడా అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచామని డీజీపీ తెలిపారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## తెలంగాణలో నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి):** తెలంగాణలో నేడు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో నేడు అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారాబాద్ జిల్లాలకు అతిభారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ఐదు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## భారీ వర్షాల ప్రభావం.. మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల మళ్లింపు

**హైదరాబాద్, ఆగష్టు 28 (భారత శక్తి) :** తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల 44వ నంబర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్) దెబ్బతింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఎన్‌హెచ్ 44 వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ వెళ్లాలని గజరావ్ భూపాల్ సూచించారు. పోలీసులకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మళ్లింపు మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రయాణికులకు సహాయం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి సమీపంలో 44వ జాతీయ రహదారి ధ్వంసమైందని.. దీంతో 25 శాతం రాకపోకలు మాత్రమే జరుగుతున్నట్లు ఆ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు మేడ్చల్‌రామాయంపేట్‌కామారెడ్డి డిచ్‌పల్లి మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలు సాగించాలని సూచించారు. భారీ వాహనాలను మేడ్చల్ వద్ద.. సాధారణ వాహనాలను రామాయంపేట వద్ద మళ్లిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామారెడ్డి



మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనదారులు నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమవైపునకు తిరిగి డైవర్షన్ మార్చుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ నుంచి మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.